కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 25 అక్టోబర్ 2025 | 16 పేజీలు




# పచ్చదనం భారమాయే

## పట్టించుకోని మున్సిపల్ అధికారులు



సిరిసిల్ల ప్రభాతవార్త : డ్రిప్ వ్యవస్థ పనిచేయక ట్యాంకర్లతో నీటి సరఫరా రాజన్న సిరిసిల్ల జిల్లా మున్సిపల్ వ్యూహాత్మక తప్పిదం వల్ల సిరిసిల్ల పట్టణంలో మరియు మొదటి బైపాస్,రెండవ బైపాస్ డివైడర్ మధ్యలో ఉన్న చెట్ల నిర్వహణ పట్టించుకోని మున్సిపల్ అధికారులు.

2లో



## శ్రీవర్షితది ముమ్మాటికి ప్రభుత్వ

# హత్యే..



కుటుంబానికి కోటి ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వ చెల్లించాలి..

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి డిమాండ్

విద్యార్థినీ మృతదేహంతో అంబేద్కర్ చౌక్ వద్ద ధర్నా.. రాస్తారోకో.. తీవ్ర ఉద్రిక్తత

2లో

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర ప్రభుత్వ గురుకుల హాస్టల్‌లో పదోవ తరగతి చదువుతున్న హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన విద్యార్థినీ శ్రీవర్షిత శుక్రవారం ఉదయం హాస్టల్ గదిలో ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన అటు గురుకులంలో, ఇటు హుజురాబాద్ రాంపూర్‌లో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ మేరకు హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం విద్యార్థినీ శ్రీవర్షిత మృతదేహాన్ని కౌశిక్‌రెడ్డి స్వయంగా తన చేతులపై తీసుకువెళ్లి అంబేద్కర్ చౌక్ ముందు ఉంచి, ధర్నాకు దిగడంతో ఒక్కసారిగా హుజురాబాద్‌లో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి.

## అంబులెన్స్‌ల అడ్డగా మారిన...

# మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రి

ప్రభుత్వ వైద్యులకు సొంత ఆసుపత్రులు..!

నిబంధనలు పాటించని అంబులెన్స్ యజమానులు..!

చర్యలు తీసుకోని ఆసుపత్రి సూపరింటెండెంట్

2లో



మెట్‌పల్లిటౌన్, ప్రభాతవార్త : మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో ప్రభుత్వ అంబులెన్స్ అందుబాటులో ఉన్నా గాని కొందరు వైద్యులు ప్రైవేట్ అంబులెన్స్‌లను ఎంకరేజ్ చేస్తూ వారి సొంత ఆసుపత్రులకు పేషెంట్లను తరలిస్తున్నారని ఆరోపణలున్నాయి.

## ఉన్నత స్థానాల్లో స్థిరపడి

# ఆదర్శంగా నిలవాలి..

ప్రతి విద్యార్థిని తమ ప్రాంత పిల్లలకు స్ఫూర్తిగా ఉండాలి..

మెనూ ప్రకారం భోజనం పెట్టాలి.. ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్..

నేరెళ్లలోని తెలంగాణ బాలికల గురుకుల విద్యాలయం ఆకస్మిక తనిఖీ..

తంగళ్లపల్లి,ప్రభాతవార్త : విద్యార్థినులు ఉన్నత విద్యను అభ్యసించి,వివిధ ఉద్యోగాల్లో, ఉన్నతమైన స్థానాల్లో స్థిరపడి మిగతా విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ పిలుపునిచ్చారు. తంగళ్ళపల్లి మండలం నేరెళ్లలోని తెలంగాణ బాలికల గురుకుల విద్యాలయాన్ని ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యాలయంలోని ఉద్యోగులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించి, ఎవరైనా సెలవులో ఉన్నారా అని ఆరా తీశారు.



2లో

## ఉన్నత స్థానాల్లో స్థిరపడి
# ఆదర్శంగా నిలవాలి..

ప్రతి విద్యార్థిని తమ ప్రాంత పిల్లలకు స్ఫూర్తిగా ఉండాలి..

మెనూ ప్రకారం భోజనం పెట్టాలి.. ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్..

నేరెళ్లలోని తెలంగాణ బాలికల గురుకుల విద్యాలయం ఆకస్మిక తనిఖీ..

**తంగళ్లపల్లి,ప్రభాతవార్త :** విద్యార్థినులు ఉన్నత విద్యను అభ్యసించి,వివిధ ఉద్యోగాల్లో, ఉన్నతమైన స్థానాల్లో స్థిరపడి మిగతా విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ పిలుపునిచ్చారు.తంగళ్ళపల్లి మండలం నేరెళ్లలోని తెలంగాణ బాలికల గురుకుల విద్యాలయాన్ని ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యాలయంలోని ఉద్యోగులు,సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించి, ఎవరైనా సెలవులో ఉన్నారా అని ఆరా తీశారు. సెలవుల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని సూచించారు. కిచెన్ లో మెనూ చార్ట్ ను పరిశీలించి, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అనే వివరాలను సిబ్బందిని అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు.స్టోర్ రూమ్ లో ఉన్న కూరగాయలు, కోడిగుడ్లు పరిశీలించారు. నాణ్యత సరిగా లేకపోవడంతో వాటిని సరఫరా చేసే కాంట్రాక్టర్లకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని జిల్లా విద్యాధికారిని ఆదేశించారు. అందుబాటులో ఉన్న సరకుల వివరాల రిజిస్టర్ ను పరిశీలించారు. విద్యార్థుల వసతి గదులు పరిశీలించి, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు.ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ విద్యార్థులతో



మాట్లాడిన ఇంచార్జి కలెక్టర్ మీ అధ్యాపకుల బోధన ఎలా ఉంది? పరీక్షలకు ఎలా సన్నద్ధమవుతున్నారు? ఇంటర్మీడియట్ పూర్తయ్యాక ఎవరెవరు ఏయే విభాగాల్లో విద్యను అభ్యసించడానికి ఆసక్తిగా ఉన్నారు? మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? అనే వివరాలను క్షుప్తంగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థిని నిత్యం విద్యను అభ్యసిస్తూ ఉత్తమ ప్రతిభ కనబర్చి టీచర్, లాయర్, ఇంజనీర్, డాక్టర్, తదితర రంగాల్లో స్థిరపడాలని, ఆర్థికంగా స్వతంత్రత సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థిని ఉన్నత స్థానాలకు ఎదిగితే తమ ప్రాంతంలోని మిగతా విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తారని స్పష్టం చేశారు. మెనూ లో అందించే పోషకాహారం ఖచ్చితంగా తినాలని సూచించారు. కష్టంగా కాకుండా ఇష్టపడి చదివితే మీరు నిర్దేశించుకున్న లక్ష్యం ఎంత పెద్దదైనా అది సాధించడానికి, ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి సులభతరం అవుతుందని, ఈ విషయాన్ని గ్రహించి చదవాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.ఈ తనిఖీలో తహశీల్దార్ జయంత్,ప్రిన్సిపాల్ రాధ,తదితరులు ఉన్నారు.

# పచ్చదనం భారమాయే

పట్టించుకోని మున్సిపల్ అధికారులు

**సిరిసిల్ల ప్రభాతవార్త :** డ్రిప్ వ్యవస్థ పనిచేయక ట్యాంకర్లతో నీటి సరఫరా రాజన్న సిరిసిల్ల జిల్లా మున్సిపల్ వ్యూహాత్మక తప్పిదం వల్ల సిరిసిల్ల పట్టణంలో మరియు మొదటి బైపాస్,రెండవ బైపాస్ డివైడర్ మధ్యలో ఉన్న చెట్ల నిర్వహణ పట్టించుకోని మున్సిపల్ అధికారులు. మున్సిపల్ ఆఫీసు ముందు నుంచి అంబేద్కర్ చౌక్ వరకు కూడా మధ్యలో చెత్తాచెదారం ఉన్న ప్రతిరోజు ఆఫీస్ కు వస్తున్న అధికారులకు చూసి చూడనట్టు క్లీనింగ్ చేయని మున్సిపల్ అధికారులు.పచ్చదనం ప్రగతి టెండర్ ప్రక్రియ గత ప్రభుత్వంలో ఉన్న కొందరు రాజకీయ నాయకులు తీసుకొని నిర్వహణ చేశారు.అప్పుడు కూడా అరకొరగానే నిర్వహించారు. అప్పుడు ఉన్న నాయకులు, అధికారులు కమిషన్ ఎక్కువగా ఎందులో వస్తే అందులోనే మున్సిపల్ నిధులను ఖర్చు చేశారు.పట్టణ సుందరీకరణలో భాగంగా సుందరంగా కనిపించడానికి కోట్లు వెచ్చించి గత ప్రభుత్వం నిర్మించింది.నిర్వహణ లేక సిరిసిల్ల పట్టణానికి వచ్చే కొత్తవారికి ఈ పచ్చదనం ప్రగతి చెట్లను చూసి సిరిసిల్ల పట్టణం అంటే ఇలా ఉంటదా.! అని ముక్కున వేలేసుకుంటున్నారు. అధికారుల తప్పిదంతో ఇప్పుడు ఉన్న ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తున్నారు.గత సంవత్సరం నుండి చెట్ల నిర్వహణ టెండర్లు పోయిన పాలకవర్గం జనవరిలో తప్పుకున్నది. అప్పటినుండి మున్సిపల్ శాఖ అధికారులే పర్యవేక్షిస్తున్నారు. డ్రిప్పు వ్యవస్థను పర్యవేక్షించక పోవడంతో లక్షలు వెచ్చించి నిర్మించిన వ్యవస్థ సమర్థంగా పనిచేయకపోవడం,రిపేరు చేపించకపోవడం వల్ల ట్యాంకర్లను వాడుతున్నారు.దీంతో అదనంగా డీజిల్ నిర్వహణతో లక్షల్లో మున్సిపల్ కు అదనంగా లక్షల్లో ఖర్చు అవుతుంది. పచ్చదనంప్రగతి పేరిట ప్రతిఏటా లక్షల రూపాలు ఖర్చువానకాలం సీజన్లో నాయకులు, మున్సిపల్ అధికారులు చెట్లు నాటి ఫోటోలు దిగడానికే ప్రాధాన్యత ఇస్తారు.తరువాత వాటి నిర్వహణ గాలికి వదిలేస్తారు. చెట్ల నిర్వహణ అప్పుడే పట్టించకపోవడంతో మళ్లీ వానకాలంలో చెట్లు నాటడం పేరిట ప్రజాధనాన్ని టెండర్ల పేరిట నాయకులను అప్పగించి ఎవరి వాటాలు వాళ్ళు పంచుకోవడం జగమెరిగిన సత్యం.సిరిసిల్ల ప్రజల వద్ద పన్నుల రూపంలో వసూలు చేసిన ప్రజాధనాన్ని అభివృద్ధికి సరైన చోటు ఖర్చు చేయకుండా ఎక్కడ ఎక్కువగా కమిషన్లు వస్తే దానికి ప్రాధాన్యత ఇస్తారు. మున్సిపల్ శాఖ అధికారులను అడిగితే నాలుగు చెట్ల అంబులెన్స్ లు తిరుగుతున్నాయని నిర్వహణ సరిగా చేయడం లేదు వాస్తవమే అని అధికారులు తెలిపారు. చెట్ల నిర్వహణ కోసం కొంతమంది సిబ్బంది కావాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరడం జరిగిందని ఇంజనీరింగ్ శాఖ అధికారులు తెలిపారు.

# శ్రీవర్షితది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే..

కుటుంబానికి కోటి ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వ చెల్లించాలి..

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి డిమాండ్

విద్యార్థినీ మృతదేహంతో అంబేద్కర్ చౌక్ వద్ద ధర్నా..

రాస్తారోకో.. తీవ్ర ఉద్రిక్తత

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర ప్రభుత్వ గురుకుల హాస్టల్‌లో పదోవ తరగతి చదువుతున్న హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన విద్యార్థినీ శ్రీవర్షిత శుక్రవారం ఉదయం హాస్టల్ గదిలో ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన అటు గురుకులంలో, ఇటు హుజురాబాద్ రాంపూర్‌లో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ మేరకు హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం విద్యార్థినీ శ్రీవర్షిత మృతదేహాన్ని హుజురాబాద్‌కు తీసుకురాగా, పోస్టుమార్టం అనంతరం హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, అనేక మంది బిఆర్ఎస్ నేతలు ఆసుపత్రి నుండి విద్యార్థినీ శ్రీవర్షిత మృతదేహాన్ని 400 మీటర్ల దూరం ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి స్వయంగా తన చేతులపై తీసుకువెళ్లి అంబేద్కర్ చౌక్ ముందు ఉంచి, కౌశిక్‌రెడ్డి, బిఆర్ఎస్ నేతలు ధర్నాకు దిగడంతో ఒక్కసారిగా హుజురాబాద్‌లో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ర్యాలీగా వచ్చి రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురుకులాల విద్యావ్యవస్థను నిర్లక్ష్యం చేసి, గాలికి వదిలి వేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల ప్రాణాలు గాలిలో దీపాలుగా ఆరిపోతున్నాయని కౌశిక్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర నిరసన వ్యక్తం చేసారు. వంగర గురుకుల పాఠశాలలో రాంపూర్ గ్రామానికి చెందిన శ్రీవర్షిత అధికారుల నిర్లక్ష్యం కారణంగానే మృతి చెందిందని కౌశిక్‌రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరుగుతూ, తక్షణమే మృతి చెందిన శ్రీవర్షిత కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, విద్యార్థినీ మృతిపై సమగ్ర న్యాయవిచారణ జరిపించాలని, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేసారు. రాష్ట్రంలో చేతకాని ముఖ్యమంత్రి తక్షణమే రాజీనామా చేయాలని కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేసారు. ప్రిన్సిపల్ వేదింపులు భరించలేకే శ్రీవర్షిత మరణించిందని కౌశిక్‌రెడ్డి ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గత రెండు సంవత్సరాలుగా విద్యాశాఖను తన ఆధీనంలో పెట్టుకుని పేద విద్యార్థులకు న్యాయం చేయవల్సింది పోయి, వారి ఆత్మహత్యలకు కారణమవుతున్నాడని ఎమ్మెల్యే ఆరోపించారు. గురుకులాలలో అన్ని రకాల వసతులతో పాటు విద్యార్థుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రెసిడెన్షియల్ పాఠశాలలు మురికి కూపాలుగా మారాయని ఆయన ఆందోళన వ్యక్తం చేసారు. ఎలుకలు, కుక్కలు, కోతులు కర్చిన సంఘటనలు కోకొల్లలని ఆయన అన్నారు. ఆ తదుపరి అంబేద్కర్ చౌక్ నుండి ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో ఫోన్‌లో మాట్లాడి తన డిమాండ్లను తెలియజేసారు. కలెక్టర్ హామీ ఇవ్వడంతో ఎమ్మెల్యే తన ధర్నాను విరమించారు. అంబేద్కర్ చౌక్ ధర్నా వద్ద రాంపూర్ గ్రామస్తులు హుజురాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మృతి చెందిన విద్యార్థినీ శ్రీవర్షిత మృతదేహంతో రాంపూర్ గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాడ సంతాపాన్ని తెలియజేసి, తన వంతుగా 50వేల రూపాయలను శ్రీవర్షిత కుటుంబ సభ్యులకు అంత్యక్రియలకు అందజేసారు. విద్యార్థినీ శ్రీవర్షిత మృతదేహంపై తల్లిదండ్రులు రోదించిన తీరు అక్కడ అందరిని కంటతడి పెట్టించింది. విద్యార్థినీ ఆత్మహత్యకు గల కారణాలపై ప్రభుత్వం నుండి తక్షణమే విచారణ, ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, విద్యార్థి ప్రజాసంఘాలు సైతం ఈ సందర్భంగా డిమాండ్ చేసాయి. మృతురాలు శ్రీవర్షిత తండ్రి వనం తిరుపతి ఫిర్యాదు మేరకు వంగర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ధర్నాలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, సీనియర్ నేతలు గందె శ్రీనివాస్, సరిగొమ్ముల వెంకటేష్, పిఏసిఎస్ అధ్యక్షులు కొండాల్‌రెడ్డిలతో పాటు వందలాది మంది బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ సిఐ కర్ణాకర్ అటు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద, ఇటు అంబేద్కర్ చౌక్ వద్ద గట్టి బందోబస్తు నిర్వహించారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలి : కమిషనర్ గౌస్ ఆలం

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అన్నారు.నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాల్లో భాగంగా మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో కళాశాల, పాఠశాల విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు భారీ సంఖ్యలో హాజరై కలెక్టరేట్ నుండి తెలంగాణ చౌక్ మీదుగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఈ ర్యాలీలో పాల్గొన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేస్తామని అందరూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో రంగోలి,వాల్ పెయింటింగ్, స్లోగన్ రైటింగ్, డ్రాయింగ్ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయన్నారు.అందులో భాగంగా జిల్లాలో వినూత్న రీతిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. యువత, విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున ఈ అవగాహన కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారని తెలిపారు.వివిధ రకాల ఒత్తిళ్ల కారణంగా అనేకమంది డ్రగ్స్ కు బానిసలవుతున్నారని అన్నారు. మత్తు పదార్థం మానసికంగా, శారీరకంగా తీవ్ర నష్టం చేస్తుందని తెలిపారు. సమస్యను పరిష్కరించుకునేందుకు, ఒత్తిళ్లను అధిగమించేందుకు అనేక మార్గాలు ఉన్నాయన్నారు. స్నేహితులతో మాట్లాడడం, పుస్తకాలు చదవడం సామాజిక సేవ వంటి వాటితో మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చని తెలిపారు. మత్తు పదార్థాల నివారణకు జిల్లాలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం విధులు నిర్వహిస్తోందని తెలిపారు.ప్రజారక్షణ కోసం పోలీసు వ్యవస్థ నిరంతరం పనిచేస్తుందన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు జిల్లాలో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. డ్రగ్ సంబంధిత సమాచారం నిర్భయంగా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజం కోసం స్వచ్ఛంద సంస్థలు,అధికారులు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు.కరీంనగర్ జిల్లాలో ఉన్నతాధికారులు మత్తు పదార్థాల అనర్థాల గురించి విస్తృతంగా ప్రచారం చేస్తూ అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. విద్యార్థులపై తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల పర్యవేక్షణ చాలా ముఖ్యమని అన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం యువత, విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపుతుందని,వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుతుందన్నారు. విద్యార్థులు, యువత ఒత్తిడిని అధిగమించేందుకు స్నేహితులు, తల్లిదండ్రులతో మాట్లాడటం, పుస్తకాలు చదవడం క్రీడలు, ఆటలు ఆడడం వంటివి అలవర్చుకోవాలని అన్నారు. మత్తు పదార్థాల నివారణకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుం టున్నదని అన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థు లు మత్తు పదార్థాల నివారణపై చేసిన నృత్య రూపకం ఆకట్టుకుంది. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి,అడిషనల్ డీసీపీలు వెంకటరమణ,భీమ్ రావ్,డిఐఒ బి గంగాధర్,సిడిపిఓ సబిత, ఎన్ఎంబీఏ కమిటీ సభ్యుడు పెండ్యాల కేశవరెడ్డి పాల్గొన్నారు.

# అంబులెన్స్‌ల అడ్డగా మారిన... మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రి

ప్రభుత్వ వైద్యులకు సొంత ఆసుపత్రులు..!

నిబంధనలు పాటించని అంబులెన్స్ యజమానులు..!

చర్యలు తీసుకొని ఆసుపత్రి సూపరింటెండెంట్

**మెట్‌పల్లిటౌన్, ప్రభాతవార్త :** మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో ప్రభుత్వ అంబులెన్స్ అందుబాటులో ఉన్నా గాని కొందరు వైద్యులు ప్రైవేట్ అంబులెన్సులను ఎంకరేజ్ చేస్తూ వారి సొంత ఆసుపత్రులకు పేషెంట్లను తరలిస్తున్నారని ఆరోపణలున్నాయి.! నిబంధన ప్రకారం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి ఆవరణలో ప్రైవేట్ అంబులెన్సులు నిలుపరాదని నిబంధన ఉన్నా గాని అవేమి పట్టింపులు లేకుండా ప్రైవేట్ ఆసుపత్రి అంబులెన్స్ యాజమానులు వ్యవహరిస్తున్నారు. వీరికి కొందరు వైద్యులు పరోక్షంగా సహకరిస్తున్నారని, అత్యవసర పరిస్థితుల్లో పేషెంట్ ను జగిత్యాల జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలి కానీ.. ప్రైవేట్ ఆసుపత్రిలకు నిరుపేద పేషెంట్లను తరలిస్తున్నారని పేషెంట్ బంధువులు ఆరోపిస్తున్నారు.! ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో పనిచేసే వైద్యులకు సొంత ఆస్పత్రులు కలిగి ఉండడం ఒక కారణం.! కొందరు వైద్యులు ప్రైవేట్ ఆస్పత్రిలో పనిచేయడం రెండో కారణం.! తోనే ప్రైవేట్ అంబులెన్స్ యజమానులు రెచ్చిపోతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.! ఇదే విషయంపై ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి సూపరింటెండెంట్ సాజిద్ అహ్మద్‌ను **ప్రభాత వార్త** వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

# పట్టణాల వృద్ధి ప్రభుత్వ లక్ష్యం

## -అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

## -జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

పట్టణాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ చింతకుంట మినీ ట్యాంక్ బండ్ వద్ద 15 వ ఫైనాన్స్ నిధులలు 40 లక్షలతో సెంట్రల్ లైటింగ్ మరమ్మత్తులు వెహికల్ మోంటెడ్ స్కై లిఫ్ట్ లాడార్ ను ప్రారంభించి,అనంతరం చింతకుంట స్మశాన వాటికలో 10 లక్షల సాధారణ నిధులతో శుక్రవారం రోడ్డు నిర్మాణ అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ చింతకుంట స్మశాన వాటిక పరిశుభ్రత పాటిస్తు ఉత్తమ విధులు నిర్వహిస్తున్న సపాయి కార్మికుడు రాములును శాలువాతో సత్కరించి అభినందించారు ఎమ్మెల్యే.ఎమ్మెల్యే మాట్లాడుతూ చింత కుంట ను అభివృద్ధి చేసి సుందరంగా మార్చడం జరిగింది.ఓపెన్ జిమ్ తో ఎంతోమంది పరిసర వార్డు ప్రజలకు ఉపయోగంగా మారింది.చింత కుంట స్మశాన వాటిక అభివృద్ధి తో పేద మధ్యతరగతి ప్రజలకు ఎవరైనా చనిపోయినా ఆ తర్వాత కార్యక్రమాలకు నివాస యోగ్యంగా ఉపయోగ పడుతుంది.జగిత్యాల పట్టణంలో మోలిక వసతులు కల్పన కోసం అనునిత్యం కృషి చేస్తా.50 కోట్ల నిధులకు అతి త్వరలో జీవో విడుదల కానుంది..విమర్శించే వారికి అభివృద్ధి తో సమాధానం చెప్తా..అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం పనిచేస్తా.ప్రజల భాగస్వామ్యం తో పట్టణం అభివృద్ధి .ప్రతి ఒకరు ఒక





మొక్కను నాటాలి అని పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, డి ఈ ఆనంద్, ఏ ఈ శరన్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, నాయకులు బాలే శంకర్ ,సమీండ్ల శ్రీనివాస్,కప్పల శ్రీకాంత్,పంబల రాము,ఆరుముల్ల పవన్,పద్మావతి పవన్,గుర్రం రాము,రజియుద్దీన్, దుమాల రాజ్ కుమార్,రాజు,జిలానీ, గౌస్,రమేష్,శ్రీనివాస్,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన మైనర్ బాలుడుపై కేసు నమోదు

రుద్రంగి ప్రభాత వార్త:

పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన మైనర్ బాలుడుపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బి శ్రీనివాస్ తెలిపారు. రుద్రంగి ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం రుద్రంగి మండలం సర్పంచ్ తండా గ్రామంలో మంగళవారం రాత్రి అధిక శబ్దాలు పెట్టి ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా డీజే నడుపుతూ శబ్ద కాలుష్యం చేస్తున్నారని డయల్ 100కి కాల్ చేయగా రుద్రంగి పోలీసులు సర్పంచ్ తండా కి వెళ్లి అట్టి డీజే నడిపిస్తున్న వ్యక్తులను డీజే ఆపమని తెలుపగాగ్రామానికి చెందిన మైనర్ బాలుడు పోలీస్ విధులకు ఆటంకం కలిగించడం జరిగిందన్నారు. పోలీస్ విధులకు ఆటంకం కలిగించే విధంగా వ్యవహరించడంతో బాలుడుపై కేసు నమోదు చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించడం జరిగిందని తెలిపారు.

## మహిళ కూలీలపై తేనెటీగల దాడి

- 15 మంది పత్తి కూలీలకు తీవ్రగాయాలు

-ఆస్పత్రిలో చేర్పించిన స్థానికులు

-బాధితులకు పరామర్శించిన నాయకులు

కోనరావుపేట రూరల్,ప్రభాతవార్త:

దినసరి కూలీలో భాగంగా పత్తి ఏరేందుకు వెళ్లిన మహిళ కూలీల పై తేనెటీగలు దాడి చేశాయి.ఈ ఘటనలో 15 మందికి తీవ్రగాయాలు



కావడంతో స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించి వైద్యసేవలందింస్తున్నారు. కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన మహిళ కూలీలు కనగర్తి గ్రామంలో పత్తి వేరేందుకు శుక్రవారం ఉదాయనే వచ్చారు.పత్తి ఏరేందుకు సన్నద్ధమైనా కూలీలపై ఒక్కసారి తేనెటీగలు దాడి చేయడంతో భయంతో పరుగులు పెట్టారు. ఈ దాడిలో కొందరు స్పృహకొల్పొగా, మరికొందరికి తీక్రగాయాలయ్యాయి. స్థానికులు స్పందించి, వేములవాడ ఆస్పత్రికి తరలించి,మెరుగైనా చికిత్స అందిస్తున్నారు. దాడిలో గాయపడిన వారిని బీఆర్ఎస్ వేములవాడ ఇంచార్జీ చల్మెడ లక్ష్మినరసింహారావు, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ,బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాలదేవయ్య, ఏఎంసీ చైర్మన్ ఎల్లయ్య, మాజీ ఎంపీపీ చంద్రయ్య, నాయకులు మంతెన సంతోష్, రాఘవరెడ్డి తదితరులు పరామర్శించారు.

# విత్తన అభివృద్ధితో పెట్టుబడి మిగలడమే కాకుండా అధిక దిగుబడులు

## -కెవికె ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎ.శ్రీనివాస్

## -వరి చిరు సంచుల క్షేత్రాలను సందర్శించిన కెవికె శాస్త్రవేత్తలు

ముత్తారం, ప్రభాతవార్త:

రైతులు ప్రతి సీజన్లో విత్తనాన్ని కొనకుండా వరి రకాన్ని అభివృద్ధి చేసుకొని విత్తనాలుగా వాడుకుంటే, విత్తన పెట్టుబడి మిగలడమే కాకుండ అధిక దిగుబడులు పొందవచ్చని కెవికె ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎ.శ్రీనివాస్ తెలిపారు. ముత్తారం మండలం హరిపురం గ్రామంలోని వరి చిరు సంచుల క్షేత్రాలను రామగిరిఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎ.శ్రీనివాస్, శాస్త్రవేత్త డాక్టర్ పిల్లి కిరణ్ మాట్లాడుతూ ఈ వానాకాలం జూన్ మొదటి వారంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన కేంద్రాల్లో అభివృద్ధి చేసిన నాణ్యమైన వరి రకాల విత్తనాలను గ్రామానికి ముగ్గురు అభ్యుదయ రైతులకు కృషి విజ్జన కేంద్రం వారు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో వరి ప్రధానమైన పంట, ఈ యేడు వరి పంటలకు తెగుళ్లు విస్తృతంగా వ్యాప్తి చెందాయని, వరి పంట ఈని గొలుసులు బయటకు వచ్చాక గింజ గట్టి పడకుండా



తాలుపోయి తెల్లగా నిలబడిపోతుందని, ఆకులు ఎర్రబారుతున్నాయని, ఈ సమస్య వివిధ చీడపీడల ద్వారా ఏర్పడుతుందని తెలిపారు. జిల్లాలో గత మాసం అధిక వర్షాలు కురవడం, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల ప్రభావం, అధిక యూరియా వాడడం వల్ల ఈ చీడ పీడలు అన్ని పొలాలకు వ్యాప్తి చెందాయని తెలిపారు.రైతులకు పలు సూచనలతోపాటు వరిలో చీడపీడల పట్ల అవగాహన కల్పించారు. కృషి విజ్జన కేంద్రం వారు అందించిన వరి రకాలు వరిలో ఎండాకు తెగులు, సుడిదోమ, కనినల్లిని తట్టుకున్నాయని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు వేల్పుల సంపత్ రావు, మహేందర్, ఇతర రైతులు పాల్గొన్నారు.

## అనుమతి లేని వ్యవసాయ బోరు మోటర్ సీజ్

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం బేగంపేట్ శివారులో అనుమతి లేని వ్యవసాయ బోరు మోటర్ ను శుక్రవారం రామగిరి తాసిల్దార్ సుమన్ ఆదేశాల మేరకు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహేష్ సీజ్ చేసినట్లు తెలిపారు. మండ లంలోని ఆది వారపేటకు చెందిన ఏలువాక శంకరయ్య అను మతి లేకుండా వ్యవసాయ బోరు వేసి మోటార్ బిగించడంతో బాధితుడు వెంకటేష్ చేసిన ఫిర్యాదు మేరకు జల భూగర్భ, రెవెన్యూ శాఖ అధికారులు అధి కారులు విచారణ చేపట్టారు. ఇరు శాఖల అధికారులు సంయుక్త విచారణలో అనుమతి లేకుండా బోరు వేశారని తేలడంతో అట్టి వ్యవసాయ బోరును సీజేసినట్లు అధికారులు తెలిపారు. బోర్ మోటార్ సీజ్ నిబంధనల ను ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు ఉంటాయని అధికారులు తెలిపారు.

## పాముకాటుకు డిగ్రీ విద్యార్థిని మృతి

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని రూపు నారాయణపేట గ్రామంలో విషాదం నెలకొంది గ్రామానికి చెందిన గుర్రం కోమల శ్రీనివాస్ దంపతుల కూతురు గుర్రం అక్షిత 18 సంవత్సరాలు డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నది దీపావళి పండుగ సెలవులకు ఇంటికి వచ్చిన ఈక్రమంలో ఇంట్లో ఉండగా దురదృష్ట వశాత్తూ ఆమెను పాము కుట్టిందని స్థానికులకు తెలవగా వెంటనే ఆమె తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వగా కరీంనగర్ ఆసుపత్రికి తీసుకు వెళ్తుండగా మార్గమధ్యంలో అక్షిత మృతి చెందింది. విషయం తెలవడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి

## పేకాట స్టావరంపై పోలీసుల దాడి

### - మందిపై కేసు నమోదు

ధర్మపురి,ప్రభాతవార్త:

ధర్మపురి మండలం, దమ్మన్నపేట గ్రామ శివారులో శుక్రవారం పేకాట స్థావరం పై పోలీసులు దాడి చేయగా, పేకాట ఆడుతున్న 9 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు. దమన్నపేట గ్రామంలో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో ,తమ సిబ్బందితో కలిసి దాడి చేశామని, జూదం ఆడుతున్న 9 మందిపై కేసు నమోదు చేసి,వారి నుండి రూ.33 వేలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. జూదం ఆడే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

## పేకాట స్థావరంపై దాడి..

### -నలుగురు అరెస్ట్

మంథని రూరల్ ప్రభాతవార్త :

మంథని పట్టణం గంగపురి శివారులో కొంతమంది వ్యక్తులు డబ్బులు పెట్టి మూడు పాత్తలు ఆడుతున్నారన్న సమాచారంతో మంథని పోలీసులు సిబ్బందితో సంయుక్తంగా వెళ్లి మూడు పత్తాలు ఆడుతున్న గంగపురికి చెందిన మేడిశెట్టి సతీష్, ఓగ్గం అజయ్, దూడపాక రాజశేఖర్, ఎరుకల శేఖర్ ను పట్టుకొని వరి వద్ద నుండి 8150రూపాయలు 4 మొబైల్ ఫోన్స్ 52ప్లేయింగ్ కర్డ్స్ ను స్వాధీన పరచుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని మంథని ఎస్ఐ డేగ రమేష్ తెలిపారు. ఎవరైనా డబ్బులు పెట్టి మూడు పత్తాలు ఆడినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.


**GENERAL NOTICE**

That I am informing to all persons through this notice that my client **katam Ramesh babu s/o rayamallu** H.no: 73-245 3 rd zone palachettu Manda mattiHas lost his valuable original documents such as original registered sale deed vide D.no 6827/2011, 2765/2008 date 09-10-2025 at veenavanka he tarveling on bike at about 10days ago he made search and put best efforts to get the same but in vain he has made complaint in the police station Veenavanka regarding the same on 29-09-2025 on the recpicet of the complaint efforts made by police to trace out the missing documents but could not traced out so far That i am informing the public in general through this notice if any person found the above Said documents please hand over the same to my client or to me for the below mentioned addressee.

*Hence this notice. Date 24-10-2025*

**Sd/-,NEERUMALLA SHANKAR**

**ADVOCATE**

Flat.no: 402 in 5th floor

Sai raja residency Christian colony

Karimnagar Cell no: 9010805888

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలి

పనులు సకాలంలో పూర్తిచేసి బిల్లులు పొందాలి

: జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్





**కథలాపూర్, ప్రభాతవార్త :** కథలాపూర్ మండలంలోని దుంపేట గ్రామం లోని ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూమొదటి విడతలో మంజూరైన ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు గ్రౌండింగ్ చేసి పనులు వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిరుపేదలైన లబ్ధిదారులకు అవసరమైతే మహిళా సంఘాల ద్వారా రుణాలు అందజేసే విధంగా చూడాలని తెలిపారు. ఇండ్ల నిర్మాణాలకు ఏవైనా సమస్యలు ఉన్నాయని లబ్ధిదారులను నేరుగా అడిగి తెలుసు కున్నారు. ప్రభుత్వం 400చదరపు అడుగుల లోపు స్థలం ఉన్నవారు జి ప్లస్ వన్ ప్రాతిపదికన ఇళ్ల నిర్మాణం చేపట్టే అవకాశం ప్రభుత్వం కల్పించిందని ప్రజలకు తెలిపాలని అధికారులకు సూచించారు. పనులు సకాలంలో పూర్తిచేసి బిల్లులు త్వరగా పొందాలని లబ్ధిదారులకు తెలిపారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ఉచితంగా అందిస్తుందని, రవాణా ఖర్చులు కూలీల ఖర్చులు లబ్ధిదారులే చెల్లించాలని తెలిపారు. జగిత్యాల పట్టణంలో ఇసుక బజార్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని లబ్ధి దారులు వినియోగించుకోవాలని తెలిపారు. నాణ్యత లోపించకుండా సకాలం లో పనులు పూర్తిచేయాలని తెలిపారు. లబ్ధిదారులతో మాట్లాడి పనులు త్వరగా పూర్తిచేసి బిల్లులు పొందాలని, నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు. ప్రతి ఇంటి బేస్మెంట్ లెవెల్ పూర్తయిన ఇండ్ల ప్రగతిని, అలాగే పూర్తయిన ఇండ్ల ఫినిషింగ్ వారం వారం రిపోర్టు లను, టార్గెట్ ప్రకారం ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలని అన్ని యూనిట్స్ ఫాలో కావాలని అధి కారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో జీవాకర్ రెడ్డి, ఎమ్మార్వో వినోద్ కుమార్, ఎంపీడీవో శంకర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరులను స్మరిస్తూ రక్తదాన శిబిరం ఏర్పాటు

: మెట్ పల్లి డిఎస్పి రాములు





**కోరుట్ల, ప్రభాతవార్త :** పోలీస్ అమరవీరుల సంస్మరణ లో భాగంగా జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాలమేరకు కోరుట్ల సర్కిల్ పరిధి లోని కోరుట్ల, మేడిపల్లి, కథలాపూర్, పోలీసుల ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సహకారం లతో కోరుట్ల పోలీస్ స్టేషన్ లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా, మెట్ పల్లి డిఎస్పి రాములు ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువత, వ్యాపారస్తులు, పాత్రికేయులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదాన చేసిన డిఎస్పి గారి చేతుల మీదుగా పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ పోలీస్ అమరవీరులను స్మరిస్తూ రక్త దానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన అందరికీ అభినందనలు తెలుపుతున్నామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులను స్మరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా తాజాగా శరీరంలోకి కొత్త రక్తం ఉత్పత్తి అయ్యి ఆరోగ్యంగా ఉంటామని సూచించారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 100 యూనిట్ల రక్తాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్, ఎస్.ఐ లు చిరంజీవి, శ్రీధర్ రెడ్డి , జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ మంచాల కృష్ణ, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆహార నియమత పాటించాలి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామంలో శుక్రవారం ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనంను ఎంపీడీవో ఓదెల రామకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ఫుడ్ మెనూ ను తప్పక అమలు చేయాలని, నాణ్యతను పాటించాలన్నారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అభ్యసించాలని ఉపాధ్యాయులను కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సంక్షేమ వేదిక కార్యవర్గ సమావేశం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



బ్రాహ్మణానం ఏకత్వం అనే నినాదంతో ముందుకు సాగుతు విద్య, వైద్యం, కళా సాంస్కృతిక రంగాలలో నిష్ణాతులైన వారిని సత్కరిస్తూ బ్రాహ్మణ పిల్లలను ప్రోత్సహిస్తూ ముందుకు సాగుతున్న బ్రాహ్మణ సంక్షేమ వేదిక ఐదవ వార్షికోత్సవ సందర్భంగా ఈ నెల 26వ తేది న మధ్యాహ్నం 3గంటలకు ఎం కన్వెన్షన్ ఉప్పల్ హైదరాబాద్ లో జరిగే సంక్షేమ వేదిక కార్యవర్గ సమావేశం లో పాల్గొవాలని సంక్షేమ సంస్థ అధ్యక్షులు బాల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు వేముల వెంకట కిషన్, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

# భూ భారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

కథలాపూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**కథలాపూర్, ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంట వెంటనే ఆర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధి కారులను ఆదేశించారు. శనివారం కథలాపూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి,రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను తహసీల్దార్ ను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణ అయితే, అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలన జరపాలని, వెంట వెంటనే నోటీసులు జారీ చేస్తూ, క్షేత్రస్థాయిలో నిశిత పరిశీలన జరపాలని ఆదేశించారు. మీ సేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, సకాలంలో సర్టిఫికెట్లు ప్రజలకు అందించవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, ఎమ్మార్వో వినోద్ కుమార్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# దేశాయిపేటలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**భీమారం, ప్రభాతవార్త :** భీమారం మండలం దేశాయిపేట గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగాఉమ్మడి మేడిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్, భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ కానుగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా కొనుగోళ్లు జరగాలని సూచించారు. రైతులను ఎవరైనా ఇబ్బంది పెట్టినా, అవినీతికి పాల్పడినా సహించేది లేదని, కఠిన చర్యలు తప్పవని నాయకులు హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయం రైతు సంక్షేమమేనని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి రైతు కష్టం ఫలించేలా చర్యలు కొనసాగుతున్నాయన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే తెలంగాణ అభివృద్ధికి మూలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మిట్టపల్లి రాజిరెడ్డి, సభ్యులు ఏలేటి మహేష్, పల్లి బీమయ్య, ఆయిత మోహన్, మలోతు హన్మంతు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉమ్మడి రవి, అధికార ప్రతినిధి ఏనుగంటి హరీష్, ప్రధాన కార్యదర్శి చేపురి నాగరాజ్, కొప్పెర జలందర్, కుంట దిలీప్, దాసరి శంకర్, ఆవ శంకర్, రాయరెడ్డి, వంగ వెంకటేష్, జలందర్ రెడ్డి, తో పాటు రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# హత్యానేరంలో నలుగురికి జీవిత ఖైదు

నిందితులు ఒకే కుటుంబానికి చెందినవారే

కరీంనగర్ లీగల్, ప్రభాతవార్త:
తమ కూతురు ఇతర కులస్తున్నీ ప్రేమించి పెళ్లి చేసుకుందని కక్ష పెంచుకున్న ఆ కుటుంబం చివరికి కూతురు భర్త ఆవునూరు శ్రీనివాస్ (31) ను రాళ్లతో కొట్టి చంపిన నేరంలో నిందితులైన నలుగురు కుటుంబ సభ్యులకు జీవిత ఖైదుతోపాటు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ కరీంనగర్ ప్రత్యేక ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి జె కవిత శుక్రవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం వీణవంక మండలం బ్రాహ్మణపల్లి కి చెందిన మండల గౌతమి అదే గ్రామానికి చెందిన వేరే కులస్తుడు ఆవునూరి శ్రీనివాసులు ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. కొన్నాళ్లు ఇద్దరూ వేరే గ్రామంలో నివాసం ఉండి తిరిగి బ్రాహ్మణపల్లి కి వచ్చి ఉంటుండగా వారికి ఇద్దరు సంతానం కలిగారు. గౌతమి వేరే కులస్తుడు శ్రీనివాసుని పెళ్లి చేసుకోవడం ఇష్టం లేని ఆమె తండ్రి మండల ఓదేలు (48) ,సోదరులు మండల సంపత్ (28), మండల దేవేందర్ (25) తల్లి మండల లక్ష్మి (45) లు వారిపై కక్ష పెంచుకొని గతంలో ఒకసారి వీరిపై దాడి చేయగా గౌతమి తండ్రి, అన్న పై కేసులు కూడా అయ్యాయి. తిరిగి 2019 జూన్ 19న రాత్రి శ్రీనివాస్ మోటారు సైకిల్ పై మద్యం సేవించి ఇంటికి వస్తూ గౌతమి తల్లి ఇంటి ముందు ఆగి ఆమెతో ఫోన్లో మాట్లాడుతుండగా గౌతమీ కుటుంబ సభ్యులు నలుగురు రాళ్లతో దాడి చేయడంతో తీవ్రగా యాలయ్యాయి. గాయాలతో ఉన్న శ్రీనివాస్ ను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతు మృతిచెందాడు. ఈ సంఘటనపై వీణవంక పోలీసులు గౌతమి కుటుంబ సభ్యులు నలుగురిపై కేసు నమోదు చేయగా అప్పటి జమ్మికుంట రూరల్ సీఐ ఏ రాములు ధర్యాప్తు జరిపారు. ఈ కేసులో సాక్షులను అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జూలూరు శ్రీరాములు కోర్టులో ప్రవేశపెట్టి విచారించారు. సాక్షాదారాలు పరిశీలించిన న్యాయమూర్తి నిందితులైన ఓదేలు, సంపత్, దేవేందర్, లక్ష్మిలకు జీవిత ఖైదు తో పాటు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



పట్టణంలోని చింతకుంట వాడలో శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో శ్రీ ధనలక్ష్మి ్మ సేవా సమితి అధ్వర్యంలో శుక్రవారం రోజున కార్తీక మాసం, శుక్ల పక్షం, శుక్రవారం తదియ పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు వోడ్నాల లత, శ్వేత, లక్ష్మి, భీమేశ్వరి, గంగమ్మ, యశోద, అర్చకులు శ్రీ హరి, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు ఎమ్మెల్యేకు వినతి పత్రం

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ లక్షీ ్మపూర్ రైతు పరస్పర సహకార సంఘం సభ్యులు శుక్రవారం రోజున జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని కలసిలక్ష్మీ పూర్ గ్రామంలో మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ,గ్రామంలో పరిసర గ్రామాల్లో మొక్క జొన్న సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉందని కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు తెలిపి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, అర్హులైన మైనారిటిల ముస్లిం, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు కొరకు వివిధ రంగాలలో ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగ కల్పన కొరకు, శిక్షణ సంస్థలు అయిన ప్రభుత్వ రికగ్నైజేడ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లుగా నియమించుటకు గాను గవర్నమెంట్ ప్రైవేట్ శిక్షణ సంస్థల నుండి దరఖాస్తులను కోరుతున్నారు. ఇతర వివరాలకు జీ. ధరనిధర్, సెక్షన్ అసిస్టెంట్ మొబైల్ నెం9100210455ను సంప్రదించగలరు. సంప్రదించాలని జిల్లా మైనారిటీస్ సంక్షేమశాఖ అధికారి ఓ ప్రకటనలో తెలిపారు.

## గంజాయి విక్రేతలకు ఏడు సంవత్సరాల జైలు శిక్ష

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :
ఇబ్రహింపట్నం మండల కేంద్రానికి చెందిన గిద్ది వినోద్, నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం సిరిపల్లి గ్రామానికి చెందిన రంజిత్ జాదవ్ అయినా గంజాయి విక్రేతలకు జగిత్యాల మొదటి సెషన్స్ జడ్జి సుగాలి నారాయణ ఏడు సంవత్సరాల జైలు శిక్షతోపాటు, ఒక్కరికి 20వేల రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ తీర్పును ఇచ్చినట్లు ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ శుక్రవారం పేర్కొన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో రంజిత్ జాదవ్ గ్రామంలో తన వ్యవసాయ తోటలో గంజాయి సాగు చేస్తూ దానిని ఇబ్రహీంపట్నంకు చెందిన గిద్ది వినోద్‌తో కలిసి ఇక్కడి ప్రాంతంలో యువతకు గంజాయిని విక్రయించేవారని అన్నారు. ఈ క్రమంలో గత నాలుగు సంవత్సరాల క్రితం మండలంలోని వర్షకొండ గ్రామ శివారులో రంజిత్ జాదవ్, గిద్ది వినోద్ లు గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారంతో అప్పటి ఎస్ ఐ రాజాప్రమీల అప్పటి తహసిల్దార్ కు సమాచారాన్ని అందించి ఆ ఇద్దరు గంజాయి విక్రేతలను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రెండు కిలోల రెండు వందల గ్రాముల గంజాయి, స్విఫ్ట్ విడిఐ కారు, తోపాటు 5వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకుని ఇద్దరి పైన కేసు నమోదు చేశారు. దీంతో నేరం రుజువు కావడంతో ఇద్దరు గంజా విక్రేతలకు జగిత్యాల జిల్లా మొదటి సెషన్స్ జడ్జి సుగాలి నారాయణ ఏడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు చెరో 20 వేల రూపాయల జరిమానాలను విధించినట్లు ఎస్సై అనిల్ తెలిపారు. ఈ శిక్ష ద్వారా ఇప్పటికైనా యువత అక్రమ కార్యకలాపాలకు పాల్పడకుండ తమ విలువైన జీవితాన్ని కాపాడుకోవాలని సూచిస్తూ గంజాయి సాగు చేసిన, గంజాయిని సేవించిన చట్టం చాలా కఠినంగా వ్యవహరిస్తుందని ఎస్ఐ అనిల్ హెచ్చరించారు.

## మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితునికి 20ఏళ్ల కఠిన కారాగార జైలు శిక్ష

**రూ. 5వేల జరిమాన..బాధిత మైనర్ బాలికకు**

**రూ.4 లక్షల పరిహారం...కీలక తీర్పును వెలువరించిన**

**న్యాయమూర్తి రత్న పద్మావతి**

కోరుట్ల, ప్రభాతవార్త :
కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోనికి చెందిన మైనర్ బాలికను నిందితుడు ఠాకూర్ అరవింద్ సింగ్ అనే వ్యక్తి అత్యాచారం చేసిన ఘటనలో నిందితుడిపై పోక్సో చట్టం కింద కోరుట్ల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయగా అప్పటి కోరుట్ల సి.ఐ రాజశేఖర్ రాజు, ఎస్ఐ సురేందర్ రెడ్డ కేసును విచారించడం జరిగింది. ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక కోర్టుకు ఆధారాలు సమర్పించగా పిపి కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షలను ప్రవేశపెట్టారు. ఈ కేసులో సాక్షులను విచారించిన న్యాయమూర్తి రత్న పద్మావతి శుక్రవారం నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారగార శిక్ష, రూ. 5వేలు జరిమాన, బాధిత బాలికలకు రూ.4లక్షల పరిహారం చెల్లించాలని తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని పోలీసులు, ప్రాసిక్యూషన్ వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ వేగవంతగా జరిపి ఖచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. ఈ కేస్ లో నిందితునికి శిక్ష పడటం పడటం లో కృషి చేసిన పీపీ రామకృష్ణ రావు, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రాజు, కోరుట్ల ఎస్.ఐ సురేందర్ రెడ్డి, సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్ , కోర్ట్ కానిస్టేబుల్ మహేష్, సిఎంఎస్ కానిస్టేబుల్స్ శ్రీధర్ ,కిరణ్ కుమార్లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## జగిత్యాల పట్టణ మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష సమావేశం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ రాజాగౌడ్ కార్యాలయంలో డిటిసిపి జాయింట్ డైరెక్టర్ అశ్వినీ ,రీజనల్ ఆఫీస్ ఏడి జ్యోతి మరియు జగిత్యాల మున్సిపల్ అధికారులతో జగిత్యాల పట్టణ మాస్టర్ ప్లాన్ విషయం లో సమీక్ష సమావేశం నిర్వహించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ జగిత్యాల పట్టణం మాస్టర్ ప్లాన్ ఉద్యోగి గైడ్ లైన్స్ ప్రకారం రైతులకు ఇతరులకు ఇబ్బంది కలగకుండా నష్టం కాకుండా రూపొందించాలిరిక్రియేషన్ జోన్ ఇండస్ట్రియల్ జోన్ ల విషయంలో రైతులకు ఇబ్బంది కలగకుండా రెవెన్యూ అధికారుల తో యు చర్చించాలి. మాస్టర్ ప్లాన్ అనేది జగిత్యాల పట్టణ భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఉండాలి. సానుకూలంగా స్పందించిన డ్యూటీ సిపి జాయింట్ డైరెక్టర్ అశ్వినీ ..ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన డిపిఓ శ్రీనివాస్, టి పి బి ఓ శ్రీకర్ పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

**-భూభారతి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి**

**-జిల్లా అదనపు కలెక్టర్ లత**

కొడిమ్యాల, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా భూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న భూభారతి చట్టం 2025లో భాగంగా భూ సమస్యలపై రైతుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లత తెలిపారు. శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. రైతులు తమ భూ సమస్యలను నేరుగా తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుని సమస్యలను పరిష్కరించుకోవచ్చు అని అన్నారు. ఇప్పటివరకు స్వీకరించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్ కిరణ్ కుమార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కరుణాకర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ తక్కల పల్లి గ్రామానికి చెందిన గడ్డం గడ్డం దీపక్ రెడ్డి గడ్డం లచ్చి రెడ్డి మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించారు వెంట గ్రామ మండల నాయకులు తదితరులు ఉన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

చందుర్తి అక్టోబర్ 24 ప్రభాతవార్త
చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో 10 రోజుల క్రితం అక్రమంగా ఇసుకను తరలించిన కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ పత్తిరి శ్రీధర్ ను శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు చందుర్తి ఎస్ఐ, రమేష్ తెలిపారు. కిష్టంపేట గ్రామం వద్ద ఈ నెల 14న అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ని పట్టుకోగా ట్రాక్టర్ డ్రైవర్ ట్రాక్టర్ వదిలి పారిపోయాడు. అదే రోజు ట్రాక్టర్ ఓనర్ సద్దుల పవన్ ను అరెస్టు చేసి రిమాండ్ కు పంపగా పారిపోయిన డ్రైవర్ పత్తిరి శ్రీధర్ ను శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్ చేసినట్లు చందుర్తి ఎస్సై రమేష్ తెలిపారు.

# పశువైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా పశువైద్య,పశుసంవర్ధక శాఖ అధికారి ప్రకాష్.**

మెట్ పల్లి,ప్రభాతవార్త: ప్రభుత్వ పశువైద్య,పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే పశు వైద్య శిబిరాలు పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశువైద్య,పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.ప్రకాష్ అన్నారు. మండలంలోని బండలింగాపూర్ గ్రామంలో పశువైద్య,పశుసంవర్ధక శాఖ అధ్వర్యంలో జరుగుతున్న ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశు వైద్య,పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి. ప్రకాష్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈసందర్భంగా డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ..ఆవులు, గేదెలు,దూడలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని,టీకాలు వేయడం ద్వారా పశువులకు వ్యాధుల నుండి రక్షణ కల్పించ బడుతుందని పేర్కొన్నారు.గాలికుంటు వ్యాధి వైరస్ వల్ల వచ్చే అంటువ్యాధని,ఈ వ్యాధి సోకిన పశువులకు గాలి ద్వారా వ్యాప్తి చెందుతుందని,నివారణ టీకా వేయించడం వల్ల పాల ఉత్పత్తి తగ్గడం,గర్భ స్రావం వంటివి జరగవని,ఇట్లాంటి అపోహలు మాని కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నిర్వహిస్తున్న ఈ ఉచిత గాలి కుంటు నివారణ కార్యక్రమం



ని వినియోగించుకొని వ్యాధి నిర్మూలనకు తోడ్పాడలని కోరారు.అలాగే మూడు నెలల వయస్సు దాటిన దూడలకు, ఆవులు,గేదెలకు టీకాలు వేయించాలని సూచించారు.ఈకార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్,ఆత్మకూర్ పశువైద్యాధికారి డాక్టర్ వి.అశ్విని, ముత్యంపేట పశువైద్యాధికారి డాక్టర్ జి.అశోక్,పశువైద్య సహాయక సిబ్బంది రమణయ్య, గంగాధర్, ఆఫీస్ సబ్ ఆర్డినేట్ చిరంజన్, దిలీప్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ జీర్ణోద్ధరణ ఉత్సవాలలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు



**మల్లాపూర్ ప్రభాతవార్త**

కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలంలోని రేగుంట గ్రామంలో పురాతన ఆంజనేయస్వామి ఆలయ జీర్ణోద్ధరణ ఉత్సవాలలో చివరి రోజైన శుక్రవారం నాడు మూర్తి ప్రాణ ప్రతిష్టహోమం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. జువ్వాడి కృష్ణారావు వెంట ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి మాజీ సర్పంచ్ మ్నుద్ద రాజేందర్రెడ్డి మాజీ ని టి సంఘం అధ్యక్షుడు ఏనుగు రాజారెడ్డి దండిక రమేష్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు దండికే బుచి రాములు మిట్టపల్లి రాజేశ్వర్ రెడ్డి కాటి పెల్లి రవీందర్ రెడ్డి ప న్నల అంజయ్య ఎడమల శిశుపాల్ రెడ్డి నిమ్మల జలంధర్ భూమా గౌడ్ పొన్నం రామాగౌడ్ బొమ్మెన మహేష్ అర్చకులు శ్రీ పెరంబదూరు కిరణ్ విశ్వబ్రాహ్మణ సంఘం గ్రామ అధ్యక్షులు ఇనుగుర్తి వినోద్ వి డి సి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చెస్ టోర్నమెంట్ లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థికి ఎమ్మెల్యే సన్మానం

**మెట్ పల్లి,ప్రభాతవార్త:**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 69వ ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్ 17 చెస్ టోర్నమెంట్ లో గెలుపొంది రాష్ట్ర స్థాయికి ఎంపికైన వెల్లుల్ల ప్రభుత్వ పాటశాల విద్యార్థి బబ్బిలి అక్షయ్ ను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శుక్రవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో సన్మానించారు.గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన టోర్నమెంట్ లో జగిత్యాల జిల్లా నుండి పాల్గొన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్లుల్ల కు చెందిన పదవ తరగతి విద్యార్థి బబ్బిలి అక్షయ్ గెలుపొంది,ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయినట్లు ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ విద్యార్థిని అభినందించి,



శాలువతో సన్మానించారు.ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ బోయినిపల్లి చంద్రశేఖర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ శాంతి పురస్కారం అందుకున్న సత్యనారాయణ

**మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త:**



మెట్టుపల్లి పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యా యులు ఆర్.యు. పి. పి.టీ. ఎస్. జగిత్యాల జిల్లా అధ్యక్షులు వివిధ జిల్లా అవార్డులు, రాష్ట్ర స్థాయి అవార్డులు పొందిన అల్లకట్టు సత్యనారాయణ కు అంతర్జాతీయ ఐక్య రాజ్య సమితి దినోత్స వము సందర్భంగా వివిధ సేవలకు గాను శుక్రవారం గోల్డెన్ ఎరా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ వారు గ్లోబల్ శాంతి పురస్కారము ప్రశాంసా పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, అధికారులు, వివిధ పార్టీ నాయకులు పట్టణ ప్రజలు అభినందనలు తెలియజేసారు.

## మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**మేడిపల్లి, ప్రభాతవార్త :** మేడిపల్లి మండల కేంద్రంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ మాదం వినోద్ యాదవ్ ప్రారంభించారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనన్న ఆదేశాల మేరకు ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. మేడిపల్లి మండల రైతులు తమ పంట ఉత్పత్తులను ప్రభుత్వ మద్దతు ధరతో అమ్ముకోవడానికి అవకాశం లభించిందన్నారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ ఛైర్మన్ మ్యాదం వినోద్ యాదవ్ మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడిపల్లి ఎమ్మార్వో మునీందర్, మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జలంధర్ రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బలగం రాజేష్, మలోతు హనుమంతు, మామిడి రమ, అయిత మోహన్, కిసాన్ సెల్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు మెదరి లాజర్, సీనియర్ నాయకులు మార్గం నర్సారెడ్డి, యూసఫ్, వ్యవసాయ అధికారులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## మక్కల కొనుగోలుపై రైతులు అధైర్య పడవద్దు

**మార్కెట్ కమిటీ ఛైర్మన్ కూన గోవర్ధన్**



**మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త :** వాతావరణం మార్పుల కారణంగా మొక్కజొన్న కొనుగోలు ఆలస్యమైనా గాని ప్రతి రైతు మార్కెట్ యార్డుకు తరలించిన మొక్కజొన్న లను కొనుగోలు చేస్తామని మెట్ పల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కూన గోవర్ధన్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ 18 శాతం తేమ కలిగిన మక్కలను కొనుగోలు చేస్తున్నామన్నారు.మార్కెట్ యార్డ్ కు ప్రతి రైతు తీసుకువచ్చిన మక్కలను కొనుగోలు చేస్తామని తెలిపారు. అనంతరం 18 శాతం తేమ కలిగిన మక్కలను కాంటపై తూకం వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ (డీసీ ఎం ఎస్ ) సెంటర్ ఇన్చార్జి జెట్టి నర్స య్య, హమాలీలు సంతోష్, శంకర్, దడువాయి,చాటా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తా

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.**



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** నియోజకవర్గ ఎమ్మెల్యేగా ప్రజా సేవే లక్ష్యంగా పని చేస్తూ,విమర్శలు పట్టించుకోకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల కేంద్రానికి చెందిన 32 మంది లబ్ధిదారులకు రూ. 32,03,712/ల విలువగల కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శుక్రవారం పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని,ప్రజలు పార్టీల కతీతంగా తన వద్దకు వస్తే శాయశక్తులా సమస్య పరిష్కరిస్తామని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో తహసీల్దార్ నీత,మాజీ ఎంపిపి మారు సాయిరెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ రావు,నాయకులు మొరపు తేజ,ఒజ్జెల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## చిట్టాపూర్ లో ఉచిత వైద్య శిబిరం

**మల్లాపూర్ ప్రభాతవార్త**

మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో బ్రదర్స్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున మెట్పల్లి సంఘం (కాల్వగడ్డ) హాస్పిటల్ డా " రామచందర్ రెడ్డి గారిచే ఉచిత హెల్త్ క్యాంప్ అలానే మందులు కూడా పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో యూత్ కి తోడుగా ఉండి పూర్తి సహాయ సహకారాలు అందించిన కొత్తపల్లి రంజిత్ గారికి మరియు డా రామచందర్ గారికి యూత్ సభ్యులు సన్మానం చెయ్యటం జరిగింది.



## కరీంనగర్ డైయిరి,ఎస్‌బిఐ శిక్షణ సంస్థ ను సందర్శించిన విద్యార్థులు






.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

బి.జె.ఆర్. వ్యవసాయ కళాశాల,సిరిసిల్ల మూడవ సంవత్సరం బి.ఎస్.సి (వ్యవసాయం) విద్యార్థులు కరీంనగర్ జిల్లా పర్యటనలో భాగంగా కరీంనగర్ డెయిరీ ఎస్‌బిఐ గ్రామీణ స్వరాజ్య శిక్షణ సంస్థ ను సందర్శించారు.ఈ పర్యటనలో విద్యార్థులు పాలు సేకరణ,శీతలీకరణ, ప్రాసెసింగ్, ఉత్పత్తుల తయారీ మార్కెటింగ్ విధానాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఎస్‌బిఐ ఆర్‌సేటి లో గ్రామీణ యువతకు అందించే శిక్షణ కార్యక్రమాలు, స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన పొందారు.అనంతరం ఈ పర్యటన ద్వారా వ్యవసాయ ఆధారిత పరిశ్రమలపై అవగాహన పెంపొందించుకున్నట్లు విద్యార్థులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ సునీత దేవి,మార్గదర్శకత బోధన సిబ్బంది లావణ్య, ఫాతిమా,రాజా తదితరులు పాల్గొన్నారు..




## బీర్ పూర్ పోలీస్ స్టేషన్ లో విద్యార్థులకు ఓపెన్ హౌస్

.పాల్గొన్న సూర్య పబ్లిక్ స్కూల్ విద్యార్థులు.



.బీర్ పూర్ ప్రభాత వార్త.

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం కేంద్రం లో ని పోలీస్ స్టేషన్ లో పోలీసు అమరవీరుల సంస్మరణ సందర్బగా విద్యార్థిని విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ పరిధిలోని సూర్య పబ్లిక్ స్కూల్ విద్యార్థులను పోలీస్ స్టేషన్ కు ఆహ్వానించి పోలీస్ వ్యవస్థ ప్రజలకు కల్పించే రక్షణ గురించి వివరించారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలపై, పోలీస్ శాఖ పనితీరు, వైర్లెస్ సెట్ ద్వారా మాట్లాడే విధానం, పోలీసు లాకప్, ఏఫాయ్యర్ రిజిస్ట్రేషన్ విధానం, సీసీ కెమెరాల పనితీరు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేసే విధానం, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే నష్టాలు, డయల్ 100 సేవలు, రిసెప్షనిస్ట్ పనితీరు, 24 గంటలకు ప్రజలకు అందుబాటులో ఉండే డిపార్ట్మెంట్ పోలీస్ డిపార్ట్మెంట్ అని, పాత నేరస్తులను గుర్తుపట్టడానికి ఫింగర్ ప్రింట్ ద్వారా గుర్తించడం లాంటి వివిధ అంశాలపై ,పోలీసు ఆయుధాల పనితీరు, సంఘవిద్రోహ శక్తుల చేతిలో చనిపోయిన పోలీస్ అమరవీరుల గురించి, భరోసా సెంటర్, షి టీమ్ పోలీసులు, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉదేశ్యంతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎస్.ఐ రాజు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో సమాజంలో జరుగుతున్న పరిణామాల పై అవగహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ అంటే ఏమిటి, అది ప్రజలకు శాంతి భద్రతల విషయంలో ఏ విధంగా ఉపయోగపడుతుంది, దాని పని విధానం ఏవిధంగా ఉంటుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారుఈ కార్యక్రమములో,పోలీస్ సిబ్బంది, శంకరయ్య,సత్యనారాయణ, మల్లేష్, సూర్య పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ కిరణ్ మరియు విద్యార్థులు, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

## అక్రమ ఇసుక ట్రాక్టర్లు సీజ్, కేసు నమోదు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త





మండలములోని దాచారం గ్రామంలో అనుమతి లేని రెండు అక్రమ ఇసుక ట్రాక్టర్ లను పట్టుకొని స్టేషన్ కు తరలించినట్లు ఎస్ ఐ అశోక్ శుక్రవారం తెలిపారు.ఆరెపల్లి గ్రామమునకు తహసీల్దార్ ద్వారా అనుమతి పొంది, దాచారం గ్రామమునకు అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా స్థానిక పోలీసులు,టాస్క్ ఫోర్స్ సిబ్బంది సంయుక్తంగా కలిసి శుక్రవారం సాయంత్రం పట్టుకున్నట్లు తెలిపారు.రహీంఖాన్ పేటకు చెందిన బిల్లవేణి శేఖర్,రుద్ర రాజశేఖర్ మరియు తిప్పాపూర్ గ్రామానికి చెందిన బెజ్జంకి శ్రీహరిలపై కేసు నమోదు చేశామని ఎస్ ఐ తెలిపారు.

## బస్సు సౌఖర్యం కోసం మంత్రికి వినతి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



సిద్ధిపేట నుండి వయా చిన్నకోడూరు మీదుగా ఇల్లంతకుంట వరకు బస్సు సౌఖర్యం కల్పించాలని అనంతారం గ్రామ యువకులు శుక్రవారం రాష్ట్ర రవాణా శాఖామాత్యులు పొన్నం ప్రభాకర్ కు వినతిపత్రం అందించారు.గ్రామానికి చెందిన బట్టి భరత్ మరియు తీగలు నిఖిల్ లు వినతి పత్రం సమర్పించారు.సిద్దిపేట డిపోకు చెందిన బస్సు ప్రతి రోజు ఇల్లంతకుంట వరకు 4 ట్రిప్పులు నడపాలని వినతిలో కోరారు.స్పందించిన మంత్రి సంబంధిత శాఖ అధికారులను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం సిద్దిపేట డిపో మేనేజర్ ను యువకులు కలిసి సమస్యను వివరించారు.ప్రజల సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన మంత్రి కి మండల ప్రజల తరపున యువకులు కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్ వాడి కేంద్రం ఆకస్మిక తనిఖీ

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలములోని కంది కట్కూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్ వాడి కేంద్రాన్ని జిల్లా సిడిపిఓ ఉమారాణి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు.అమ్మ పేరున ఒక చెట్టు అనే కార్యక్రమం పేరుతో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఆమె మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాలంటే చెట్లు ఎంతో అవసరం అన్నారు.స్వచ్ఛమైన గాలి చెట్ల ద్వారానే లభిస్తుందని సూచించారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు చంద్రకళ,సూర్యకళ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి,ఉపాధ్యాయులు అనువోజు రాజు,అంగన్ వాడి ఉపాధ్యాయులు లక్ష్మి ్మ,విద్యార్థులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడలూ అవసరమే

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..

విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి చదువుతోపాటు ఆటలు కూడా అవసరమని జగిత్యాల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆలియా మక్సూద్ అన్నారు.వివిధ స్థాయిల్లోని పలు క్రీడాంశాల్లో ప్రతిభను కనబర్చిన కళాశాల విద్యార్థులకు శుక్రవారం అభినందన సమావేశాన్ని ఏర్పాటుచేశారు. గురువారం మైభారత్ ఆధ్వర్యంలోనిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో ద్వితీయస్థానం సాధించిన జట్టును అభినందించారు. 17 ఏళ్లలోపు ఎస్ జిఎఫ్ చెస్ పోటీల్లో జిల్లాస్థాయిలో ప్రథమస్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన గ్నాజగి దేవీశ్రీ హర్షిణి ని, 19 ఏళ్లలోపు బాస్కెట్ బాల్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయిలో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి కి ఎంపికైన పి.శైలజ, శరణ్య లను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి కొట్టాల తిరుపతిరెడ్డి, అధ్యాపకులు కేశినేని తిరుపతి, రిజ్వానా, ఈ.రాజయ్య, ఎన్.జగన్ పాల్గొన్నారు.

# కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలి

సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 24, ప్రభాతవా





ఖరీఫ్ సీజన్లో వరి ధాన్యం, పత్తి, మక్కలు ఇతర పంటల కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆదేశించారు. ఆయా పంటల ఉత్పత్తుల సేకరణ, చేయాలిసిన ఏర్పాట్లు తదితర అంశాలపై పౌరసరఫరాల శాఖ, సహకార శాఖ, ఐకెపి, మెప్మా, డీసీఎంఎస్ తదితర అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయం ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది ఏఏ పంటల ఉత్పత్తి ఎంత వస్తుందని జిల్లా వ్యవసాయ అధికారిని ఇంచార్జి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మొత్తం జిల్లాలో 238 కొనుగోలు కేంద్రాలు మంజూరు చేయగా, ఇప్పటివరకు 171 కొనుగోలు కేంద్రాలు ఐకెపి, పిఎసిఎస్, మెప్మా డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయని, మిగతావి వారం రోజుల్లోగా ప్రారంభిస్తారని ఆయా శాఖల అధికారులు ఇంచార్జి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది దాదాపు నాలుగు లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వ్యవసాయ అధికారులు అంచనా వేశారని తెలిపారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రెండు లక్షల 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించనున్నామని వెల్లడించారు. ఈ మేరకు అన్ని కొనుగోలు కేంద్రాల్లో ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు, టెంట్లు, నీటి వసతి విద్యుత్ వసతి పక్కాగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు. గన్ని సంచుల కొరతలేదని ఇంకా కావాల్సినవి తెప్పించాలని ఆదేశించారు.జిల్లాలో పత్తి కొనుగోళ్లకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని సిసిఐ ఆధ్వర్యంలో రైతులకు కపాస్ కిసాన్ యాప్ పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. మక్కల కొనుగోలు కేంద్రాల ప్రారంభమయ్యాయని ఆయా మండలాల్లో రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్, డిఆర్డిఓ శేషాద్రి, డీసీ ఎస్ ఓ చంద్ర ప్రకాష్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, డీసీఓ రామకృష్ణ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యల పరిష్కారానికై అమృత్ 2.0

**-అమృత్ 2.0 పథకంతో మున్సిపాలిటీల అభివృద్ధి**
**-అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు బి. రాజ గౌడ్**



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అమృత్ 2.0 పథకం తెలంగాణలో నీటి సరఫరా మరియు మురుగునీటి మెరుగుపరిచడానికి ఉద్దేశించిన జాతీయ పథకం అని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్లో జెడి.అశ్విని, డిటిసిపి.ఏడి. జ్యోతి సంబంధిత అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్ సమీవేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూఅటల్ మిషన్ ఫర్ రిజువనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్ఫర్మేషన్ పథకం ద్వారాప్రతి ఇంటికి కుళాయి ద్వారా నిరంతరాయంగా నీటి సరఫరాను అందించాలని, మురుగునీటి శుద్ధి మరియు పారుదల వ్యవస్థలను మెరుగుపర్చి పట్టణ జీవన ప్రమాణాలను పెంపొందించాలనే అమృత్ 2.0 పథకం ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం మరియు తెలంగాణ ప్రభుత్వం సయుక్తంగా అమృత్ 2.0 పథకం ప్రాజెక్టను నిర్వహిస్తున్నాయి.ఈ పథకాన్ని సక్రమంగా వినియోగించుకున్నట్లయితే పచ్చదనం మరియు బహిరంగ ప్రదేశాలను, పార్కులను అభివృద్ధి చెంది పట్టణాల సౌకర్యాల విలువలు పెరుగుతాయాని తెలిపారు.దేశంలోని నగరాలను, పట్టణాలను స్వయం సమృద్ధిగా మరియు నీటి సురక్షిత పట్టణ కేంద్రాలుగా మార్చే దిశగా ఈ పథకం ముందుకు సాగుతుందని, దాదాపు 500 నగరాల్లో మురుగునీటిపారుదల మరియు సెప్టేజ్ నిర్వహణ యొక్క సార్వత్రిక కవరేజ్, నీటి వనరుల పునరుజీవనం మరియు పచ్చని ప్రదేశాల అభివృద్ధి వంటి కీలక రంగాలపై దృష్టి సారించగా పట్టణ మౌళిక సదుపాయాలను ఆధునీకరించడం మరియు నీటి భద్రతను పెంచడం అమృత్ 2.0 లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలోగల చెరువులు, నాళాలను సంబంధిత అధికారులను సమన్వయం చేసుకుంటూ మున్సిపల్ అధికారులు పర్యవేక్షి ఆదేశించారు.చెరువుల యొక్క ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ పరిధిలను నిత్యం పరిశీలించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**-అభివృద్ధి పనులకు నిధులు మంజూరు**
**-అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి**
**-ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల 4వ వార్డ్లోని కొనర్ మసీదు అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయగా,అభివృద్ధి పనులు పూర్తి అయి న మంజూరురైనా 3,25,000/ చెక్కును శుక్రవారం మసీదు కమిటీకి అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఆ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కులమతాలకు అతీతంగా అభివృద్ధితో పాటు సంక్షేమాలాలు అందించడం జరుగుతుంది అన్నారు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని మంజూరైన నిధులు నాణ్యత ప్రమాణాలతో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ క్యాదాసు నవీన్ మాట్లాడుతూ ఎంతోమంది నాయకులు వచ్చారు, వెళ్లారు. కానీ మన సంజయ్ అన్న మాత్రమే మసీదు అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేశారు.మసీదు అభివృద్ధి పట్ల ఆయన చూపిన ఆసక్తికి, సహకారానికి మనందరం ఎప్పటికీ సంజయ్ అన్నకు తోడుగా ఉండాలి అని తెలిపారు.ఇదే సందర్భంలో మసీదు కమిటీ సభ్యులు, మైనారిటీ యువత, మరియు వార్డ్ సభ్యులుసంజయ్ అన్నకు తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యే సంజయ్ కుమార్వెంట నాయకులు క్యాదాసు నాగయ్య, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, చెట్పల్లి సుధాకర్, క్యాదాసు నవీన్, కుసరి అనిల్, ఇర్ఫాన్, గాదె కార్తీక్, మజీద్ కమిటీ సభ్యులు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# సారంగాపూర్ స్టేషన్లో విద్యార్థులకు ఓపెన్ హౌస్

సారంగాపూర్-ప్రభాతవార్త:



మండలం కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో పోలీసు అమరవీరుల సంస్మరణ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారుఈ సందర్భంగా పోలీస్ అధికారులు పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలపై, పోలీస్ శాఖ పనితీరు, వైర్లెస్ సెట్ ద్వారా మాట్లాడే విధానం, పోలీసు లాకప్, ఎఫ్ఐఆర్ రిజిస్ట్రేషన్ విధానం, సీసీ కెమెరాల పనితీరు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేసే విధానం, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే నష్టాలు, డయల్ 100 సేవలు, రిసెప్షనిస్ట్ పనితీరు, 24 గంటలకు ప్రజలకు అందుబాటులో ఉండే డిపార్ట్మెంట్ పోలీస్ డిపార్ట్మెంట్ అని, పాత నేరస్తులను గుర్తుపట్టడానికి ఫింగర్ ప్రింట్ ద్వారా గుర్తించడం లాంటి వివిధ అంశాలపై ,పోలీసు ఆయుధాల పనితీరు, సంఘవిద్రోహ శక్తుల చేతిలో చనిపోయిన పోలీస్ అమరవీరుల గురించి, భరోసా సెంటర్, షి టీమ్ పోలీసులు, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం ఎస్సై గీత మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో సమాజంలో జరుగుతున్న పరిణామాల పై అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ అంటే ఏమిటి, అది ప్రజలకు శాంతి భద్రతల విషయంలో ఏ విధంగా ఉపయోగపడుతుంది, దాని పని విధానం ఏవిధంగా ఉంటుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈకార్యక్ర మములో,పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## కస్తూర్బా పాఠశాలలో అదనపు కలెక్టర్ సందర్శన

**విద్యార్థులతో భోజనం చేస్తూ ప్రోత్సాహం**

**కొడిమ్యాల, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని సండ్రాలపల్లి గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, తహసీల్దార్ కిరణ్ కుమార్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పుష్పగుచ్ఛాలతో వారిని ఆహ్వానించారు. అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేసి, భోజన నాణ్యతను తెలుసుకున్నారు. వంటశాల, నిల్వ గది (స్టోర్ రూమ్)లను పరిశీలించి పరిశుభ్రత, సదుపాయాలపై ఆరా తీశారు. ప్రస్తుతం పరీక్షల సమయం కావడంతో విద్యార్థులు ప్రణాళికతో చదివి మంచి ఫలితాలు సాధించాలని అదనపు కలెక్టర్ ప్రోత్స హించారు. ఈ కార్యక్ర మంలోపాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## నిరాదరిస్తున్న కన్న కూతురు

**-సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ను ఆశ్రయించిన వృద్ధురాలు**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన రాండ్ల గంగరాజు అనే వృద్ధురాలిని ఆమె కూతురు సుమలత నిరాదరిస్తూ, తిట్టి, కొట్టి ఇంట్లోంచి గెంటివేసిందని జగిత్యాల జిల్లా కేంద్రం లో సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయిం చింది.. తన భర్తను మభ్యపెట్టి ఒక ఎకరం 36 గుంటల భూమిని తమ కూతురు సుమలత తన కొడుకు పేరిట గిఫ్ట్ డీడ్ చేయించుకుందని, అట్టి డీడ్ రద్దు చేయాలని రోదిస్తూ విలేకరుల తో చెబుతూ ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు ఆర్డీవో మధుసూదన్ కు ఫిర్యాదు చేయగా ఆ కూతురు పై వయోవృద్ధుల రక్షణ చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, ఉపా ధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి, ప్రతినిధులు విశ్వనాతం, ప్రకాష్ రావు, విజయ లక్ష్మి, రాధ, తదితరులున్నారు.

## రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైన జగిత్యాల ఎస్ఎం అకాడమీ విద్యార్థులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో కరీంనగర్లో నిర్వహించిన టేబుల్ టెన్నిస్ రాష్ట్రస్థాయి పోటీలలో జగిత్యాలకు చెందిన గోపు మణిదీప్ రెడ్డి బిడిగే అభిరామ్,మోక్షప్రద అండర్ 17 విభాగంలో అత్యంత ప్రతిభ కన బరచి నవంబర్ నెలలో ఖమ్మంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.అంతేకాకుండా జో నల్ స్థాయిలోనే జగిత్యాల జిల్లా ఓవరాల్ సెకండ్ ఛాంపియన్గా నిలిచి జగిత్యాల జిల్లా ప్రజలు గర్వపడే విధంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను ఎస్ఎం అకాడమీ జనరల్ సెక్రటరీ మరియు కోచ్ పోడేటి శ్రీకాంత్తో పాటు జగిత్యాల జిల్లా ఎస్ఎం టేబుల్ టెన్నిస్ అకాడమీ సభ్యులు ఎంపికైన విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ను సందర్శించిన విద్యార్థులు

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి. సుధాకర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎస్ హెచ్ ఓ కార్యాలయం, రిసెప్షన్, లాకప్, వి హెచ్ఎఫ్ సెట్, డయల్ 100 ,స్టేషన్ రైటర్, 5ఖిఎస్ ఇంప్లిమెంటేషన్ సైబర్ క్రైమ్స్ పలు అంశాలకు సంబంధించి ప్రత్యక్షంగా వీక్షించి వివరాలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ ఎస్సై ఎం సుధాకర్ పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

### మార్కెట్ చైర్మన్ ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి

మానకొండూర్,ప్రభాతవార్త :

మండల పరిధిలోని గట్టుదుద్దనపల్లి, కొండపలకల, మద్దికుంట, వేగురుపల్లి, జగ్గయ్యపల్లి, ఈదల గట్టపెల్లి, లింగాపూర్ గ్రామాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ చైర్మన్ ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్ర



చారి, మండల కాంగ్రెస్ నేతలతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని కోరారు. సన్న రకాల కు ప్రభుత్వం క్వింటాల్ రు. 500 రూపాయలను బోనస్ గ అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, మండల నాయకులు పెంచాల రాజయ్య, ఆకుల నరసింగ రావు, కనకం కుమార్, నీరటి మొగిలి, చలిగంటి ఓదెలు, సంపత్, దవ్య శ్రీనివాస్ రెడ్డి, కనకం అశోక్, బుర్ర శ్రీకాంత్, బుర్ర శ్రీధర్, పితాంబరావు, తాళ్ల పెల్లి కుమార్, మాతంగి సహదేవ్, ఏపి ఎం రాజేందర్, సీసీ జ్యోతి, స్రవంతి, స్వర్ణలత, చంద్రకళ, తిరుమల, రైతులు పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### మార్కెట్ వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డిచీ

మానకొండూర్,ప్రభాతవార్త :

మానకొండూరు మండల పరిధిలోని రంగపేట గ్రామంలో ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మానకొండూరు మార్కెట్ వైస్ చైర్మన్ రామిడి



తిరుమల్ రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ వినోద్ కుమార్ పాల్గొని ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని తిరుమల్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఏడి వినోద్ కుమార్ మాట్లాడుతూ రైతులందరూ తమ పశువులకు టీకాలు క్రమం తప్పకుండా వేయించుకొని సీజనల్ వ్యాధుల నుంచి రక్షి ంచుకోవాల్సి ందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్య అధికారులు డాక్టర్ సుస్మిత రెడ్డి, డాక్టర్ అరవింద రెడ్డి, మాజీ సర్పంచ్ గోపు శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ రేవెల్లి రాజలింగం, పాలకేంద్రం ప్రెసిడెంట్ రామిడి సంపత్ రెడ్డి, సిబ్బంది రఫుల్లా, మమత, పోచయ్య, అనిత, మల్లయ్య, కొమురమ్మ, రైతులు పాల్గొన్నారు.

## మాజీ సొసైటీ డైరెక్టర్ మృతి

మానకొండూర్: ప్రభాతవార్త:

మానకొండూరు మండల పరిధిలోని ఊటూరు ప్రాథమిక సహకార సంఘం మాజీ డైరెక్టర్ వెల్ది గ్రామానికి చెందిన ననుమాల లస్మయ్య పటేల్ (85) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఊటూరు సొసైటీ డైరెక్టర్ గా రైతులకు ఐదేళ్లపాటు ల స్మయ్య పటేల్ సేవలు అందించాలని తెలిపారు.

## రైతులు ప్రభుత్వ మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలి-- తహాశీల్ధార్

వీణవంక, ప్రభాత వార్త:

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరలను పొందాలని తహాశీల్ధార్ జె. అనుపమ రావు, మండల అభివృద్ధి అధికారి మెరుగు శ్రీధర్ లు అన్నారు. శుక్రవారం వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని కనపర్తి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో గ్రామ మహిళా



సంఘాల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా వీటికి ముఖ్య అతిథులుగా మండల తహాశీల్దార్, ఎంపిడిఓ లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తేమ లేకుండా ధాన్యాన్ని తీసుకొని రావాలని, అంతే కాకుండా దళారుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వ కేంద్రాల్లో విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఏపిఎం సుధాకర్, మార్కెట్ డైరెక్టర్ లు మాదాసు సునీల్, కామిడి శ్రీపతి రెడ్డి, మహమ్మద్ రషీద్, సిసి లు ఘన శ్యామ్, తిరుపతి, ఆనంద్, పద్మ తో పాటు రైతులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాల ఏర్పాటుకు గ్రామస్థుల దాతృత్వం అభినందనీయం

వీణవంక, ప్రభాత వార్త:

ఏసిపి తమ గ్రామాన్ని నేరాల నుండి రక్షించుకునేందుకు గ్రామస్థులు



ఐక్యతతో సిసి కెమెరాలకు దాతృత్వం అందించడం అభినందనీయమని హుజురాబాద్ ఏసిపి మాధవి అన్నారు. వీణ వంక మండలం హిమ్మత్ నగర్ గ్రామంలో జమ్మికుంట రూరల్ సిఐ కె. లక్ష్మి నారాయణ, ఎస్ఐ ఆవుల తిరుపతి లు ప్రారంభించిన మార్నింగ్ వాక్ ఇన్ విలేజ్ కార్యక్రమంలో హిమ్మత్ నగర్ గ్రామస్థులు సుమారు 38 మంది 89వేల రూపాయలు విరాళాన్ని అందించగా, వాటితో మూడు సోలార్, నాలుగు ఫిక్స్డ్ కెమెరాలను గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేయగా శుక్రవారం దీనికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ ఏసిపి ముఖ్య అతిథిగా హాజరై గ్రామస్థులతో కలిసి ప్రారంభించారు.

**-- ముఖ్య దాతలకు సన్మానం...**

సిసి కెమెరాల ఏర్పాటుకు తమ వంతుగా విరాళాలు అందించిన మ్యాక రమేష్, నల్ల తిరుపతి రెడ్డి, గెల్లు మల్లయ్య, మ్యాక సమ్మయ్య, నల్ల రవీందర్ రెడ్డి, శ్రీకాంత్, వీరయ్య తో పాటు దాతలందరిని ఏసిపి మాధవి శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మిగతా గ్రామాల్లోని ప్రముఖులు, హిమ్మత్ నగర్ గ్రామస్థులను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.



కరీంనగర్ వార్త

## మాదక ద్రవ్యాల వ్యసనంతో జీవితం పతనం

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:

మత్తు మాదకద్రవ్యాల వ్యసనం యువత బంగారు భవిష్యత్తును సర్వ నాశనం చేస్తుందని దీంతో వ్యక్తి అభివృద్ధితో పాటు కుటుంబ అభివృద్ధి ఆగిపోతుందని ప్రముఖ సైకాలజిస్ట్,ఏపిపి ఇండియా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగేశ్వర్ గాలిపల్లి అన్నారు. శుక్రవారం ప్రకృతి ఐఆర్సిఏ



రెహబిలిటేషన్ సెంటర్, అడ్వాన్స్డ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో రేకుర్తి లోని సాన్వి డిఫెన్స్ కాలేజీ లో జరిగిన నషా ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణంలో మత్తు పదార్థములకు బానిస అవడం అనేది దుర దృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎర్రం శెట్టి మునిందర్,ప్రముఖ గ్రాఫాలోజిస్ట్ బొల్లంపల్లి సత్య ప్రకాష్, ప్రకృతి ఐఆర్సిఏ ఇంచార్జి మారుతి మోహన్ రావు,కల్పన, మహేష్,సంతోష్,సైకాలజిస్ట్ లు అనురాధ,అనివేణి, శిరీష,విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సిపి ని కలిసిన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ పాలకుర్తి సందీప్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్1 ఫలితాల్లో డిప్యూటీ కలెక్టర్గా ఎంపికైన పాలకుర్తి సందీప్ శుక్రవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలంని కమీషనర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. కరీంనగర్ జిల్లాలో సుదీర్ఘకాలం పోలీస్ శాఖ లో పనిచేసిన రిటైర్డ్ ఏసిపి కాశయ్య కుమారుడైన సందీప్ గ్రూప్ వన్ లో ఎంపికై నిజామాబాద్ జిల్లాలో పనిచేస్తున్నాడు. నిజామాబాద్ జిల్లాలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్గా విధుల్లో చేరిన పాలకుర్తి సందీప్, కమీషనర్ గౌష్ ఆలంను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఆశీస్సులు తీసుకున్నారు.సీపీ గౌష్ ఆలం సందీప్ను అభినందించి, భవిష్యత్తులో ప్రజలకు అంకితభావంతో సేవలు అందించాలని ఆకాంక్షి ంచారు.పాలకుర్తి సందీప్ వెంట ఆయన తండ్రి, రిటైర్డ్ ఏ.సి.పి పాలకుర్తి కాశయ్య గారు కూడా ఉన్నారు. తమ కుమారుడిని అభినందించినందుకు ఏ.సి.పి కాశయ్య కమీషనర్ గౌష్ ఆలం కు కృతజ్ఞతలు తెలిపారు.



# జమ్మికుంట పత్తి మార్కెట్‌లో.. సిసిఐ కొనుగోళ్లు ప్రారంభించిన రాష్ట్ర ఆగ్రోస్ ఎండి రాములు..



జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

రాష్ట్రంలో ఈ యేడు అతివృష్టి, అనావృష్టితో రైతులు పత్తి పంటలకు పెట్టిన పెట్టుబడి వస్తుందో.. రాదో.. నన్న దిగాలుతో కొట్టుమిట్టాడుతుండగా ఎట్టకేలకు భారత ప్రభుత్వ రంగం కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) అధికారులు ఆగ్రోస్ మేనేజింగ్ డైరెక్టర్ రాములు జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం, వరంగల్ ఆర్‌డిడిఎం వి పద్మావతి ఆశేంగా తరలివచ్చిన రైతులు సమక్షంలో శుక్రవారం పత్తి కొనుగోలు కేంద్రాన్ని పూజలు చేసిన అనంతరం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. డిడిఎం పద్మావతి మాట్లాడుతూ సిసిఐ ఆదేశాల మేరకు పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని రైతులు ఆరబెట్టిన పత్తిని తేమ లేకుండా నాణ్యతగా మార్కెట్‌కు తీసుకువస్తే ప్రభుత్వ మద్దతు ధర లభిస్తుందని, పత్తిలో తేమ ఉన్న, చెత్త చెదారం ఉన్న గ్రేడ్ బి రకంగా మారిపోయి ధరలు తగ్గే ప్రమాదం ఉంటుందని రైతు సోదరులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆమె విజ్ఞప్తి చేసారు. రైతులు వారి అవసరాల నిమిత్తం ఎక్కడ కూడా బయట క్యాన్‌వాసింగ్ ఏజెంట్లకు, కమీషన్ ఏజెంట్లకు పత్తి అమ్ముకోరాదని ఒకటి, రెండు రోజులు ఆలస్యమైన పత్తిని ఆరబెట్టి మార్కెట్‌కు తీసుకువచ్చి నేరుగా రైతులు తమ పత్తిని తమ మద్దతు ధరలకు అమ్ముకోవాలని పద్మావతి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట తహసిల్దార్ నల్ల వెంకట్ రెడ్డి, ఎంపిడిఓ పద్మావతి, సిసిఐ సెంటర్ ఇంచార్జి పేరం చంద్రశేఖర్, వైస్ చైర్మన్ ఎర్ర సతీష్‌రెడ్డి మార్కెట్ పాలకవర్గ సభ్యులు, కాటన్ సంఘం అధ్యక్షులు దొనకొండ మల్లారెడ్డి, అడ్తిదారుల సంఘం అధ్యక్షులు రాజేశ్వర్‌రావు, మార్కెట్ కార్యదర్శి ఆర్ మల్లేషం, ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్ రాజ, అడ్తిదారులు, ఖరీదుదారులు, రైతులు మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన చెట్లను తొలగించిన బిజెపి నేత కుమార్

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో జమ్మికుంటకు వెళ్లే ప్రధాన రహదారి బ్రిడ్జ్ మూలమలుపు వద్ద ప్రమాదకరంగా మారిన ముళ్ళ కంపలను, చెట్లను అదే గ్రామానికి చెందిన బిజెపి నేత ఉడుత కుమార్ స్వచ్ఛందంగా లేబర్ సహాయంతో తొలగించారు. అనంతరం వారు మాట్లాడుతూ... పోతిరెడ్డిపల్లి గ్రామం నుండి నిత్యం జమ్మికుంటకు వెళ్లే వాహనాలకు మూలమలుపు వద్ద పెరిగిన చెట్ల వల్ల, ఎదురుగా వచ్చే వాహనాలు ఢీకొని పలుమార్లు ప్రమాదాలు జరిగిన, గ్రామ అధికారులు పట్టించుకోవడం లేదని, వాహనదారుల ప్రయాణం సురక్షితంగా జరగాలని, స్వచ్ఛందంగా రోడ్డు వెంట ఉన్న చెట్లను తొలగించడం జరిగిందన్నారు.



# కమలాపూర్ లో జ్ఞాన సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవం

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయ పరిసరంలో ఏర్పాటు చేసిన జ్ఞాన సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించిన వేద పండితులు ఇవాళ జ్ఞాన సరస్వతి దేవి విగ్రహాన్ని ఆలయంలో ప్రత్యేక పూజలు నడుమ ప్రతిష్ఠించారు. జ్ఞాన సరస్వతి దేవి విగ్రహ దాత చందుపట్ల నరసింహ రెడ్డి, వనమాల దంపతులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపట్టి హోమం నిర్వహించారు. జ్ఞాన సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు చేపట్టగా, పూజా కార్యక్రమానంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారులు జానకి రామారావు, శ్రీ ధర్మశాస్త్ర ఆలయ కమిటి అధ్యక్షులు నెరెళ్ల అశోక్, సభ్యులు కుమారస్వామి, కరుణాకర్, సదానందం, శ్రీధర్, మల్లారెడ్డి, సునీల్, హరికృష్ణ, పలువురు పాల్గొన్నారు. ఈ ఉత్సవం సందర్భంగా ఆలయం ప్రాంగణంలో విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. జ్ఞాన సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఈ ఉత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన మేళాలు, తాళాలు భక్తులను ఉర్రూతలనిపించాయి. జ్ఞాన సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాలు భక్తులను ఆకర్షించాయి.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలం రంగాపూర్, పోతిరెడ్డి పేట గ్రామాలలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. రంగాపూర్ గ్రామంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ప్రారంభమైన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండాల్ రెడ్డి ప్రారంభించారు. రైతుల ప్రయోజనం కోసం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ముద్రబోయిన శంకర్, సభ్యులు గూడూరి ప్రభాకర్ రెడ్డి, బొద్దు అనసూర్య, దండ భాస్కర్ రెడ్డి, యాళ్ళ సుజాత, గోస్కుల శ్రీనివాస్, ప్రతాప ఆంజనేయులు, నరెడ్ల మధుసూదన్ రెడ్డి, రవీందర్, లింగరావు, సాయిలు, లక్ష్మారెడ్డి, సీఈవో గోస్కుల వివేక్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అలాగే పోతిరెడ్డిపేట గ్రామంలో ఐకెపి కొనుగోలు కేంద్రంను హుజూరాబాద్ ఎంపిడిఓ సునీత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాటికొండ పుల్లాచారి, ఏపీఎం జ్యోతి, స్పెషల్ ఆఫీసర్ మోనిక, కార్యదర్శి లావణ్య, మండల సమైక్య అధ్యక్షురాలు సుకన్య, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు అంగిడి రజిత, ఎలకపల్లి హైమావతి, ఉమాపతి రావు, రైతులు పాల్గొన్నారు.




# హుజూరాబాద్ వార్త

# హుజూరాబాద్ నుండి అరుణాచల్‌కు ప్రత్యేక బస్సు సేవలు.. డిఎం

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

కార్తికమాసాన్ని దృష్టిలో ఉంచుకుని, హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని ప్రజల సౌకర్యార్థం తమిళనాడు రాష్ట్రంలోని అరుణచలానికి ప్రత్యేక బస్సు సర్వీసు సూపర్ లక్సరీని నడుపనున్నట్లు హుజూరాబాద్ డిపో మేనేజర్ వి రవీంద్రనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సూపర్ లక్సరీ బస్సు వచ్చే నెల నవంబర్ 3వ తేది సాయంత్రం హుజూరాబాద్ నుండి బయలదేరి కరీంనగర్, హైద్రాబాద్ మీదుగా కానిపాకం, గోల్డెన్ టెంపుల్ (శ్రీపురం) తదితర ప్రాంత ప్రదేశాల గుండా నాల్గోవ తేది రాత్రి అరుణాచలం చేరుకుంటుందని కార్తికమాస సందర్భంగా ఐదోవ తేదిన కార్తిక పౌర్ణమి కావడంతో గిరి ప్రదక్షిణ చేసుకుని, దైవ దర్శనం అనంతరం అదే రోజు సాయంత్రం తిరిగు ప్రయాణమై 6వ తేదిన ఉదయం అలంపూరం జోగులాంబ శక్తిపీఠం దర్శనం తర్వాత హుజూరాబాద్ చేరుకుంటుందని డిఎం వెల్లడించారు. ఈ ప్యాకేజికి సంబంధించి పెద్దలకు 4600రూపాయలు, పిల్లలకు 3500 రూపాయలు చార్జీలు ఉంటాయని డిఎం రవీంద్రనాథ్ తన ప్రకటనలో వెల్లడించారు. ముందస్తు రిజర్వేషన్ కోసం సంబంధిత ఈ నెంబర్‌లకు ఫోన్ చేయాలని డిఎం తెలిపారు. డిఎం నెంబర్ 99592 25924, ఎస్‌టిఐ నెంబర్ 97048 33971, 98661 17385, 92471 59535 నెంబర్‌లకు సంప్రదించాలని ముందస్తు రిజర్వేషన్ చేసుకున్న వారికి సీట్ల కేటాయింపు చేసుకోవడం జరుగుతుందని డిఎం తెలిపారు.




# చెల్పూర్‌లో ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన డైరెక్టర్ సంపత్‌కుమార్

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్‌లో పండిన వరిధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరలకు నేరుగా రైతుల నుండి కొనుగోలు చేయడానికి వ్యవసాయ సహకార పరపతి సంఘాలు ఐకెపి కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు చేయడానికి ప్రభుత్వం ఆదేశాలు జారి చేయడంతో శుక్రవారం హుజూరాబాద్ మండలం చెల్పూర్ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హుజూరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సమ్మెట సంపత్‌కుమార్, గ్రామపంచాయితీ కార్యదర్శి జయేందర్‌ల ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పూజలు చేసిన అనంతరం ఎలక్ట్రానిక్ కాంటాలు ప్రారంభించారు. హుజూరాబాద్ వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రంగాపూర్ గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఎసిఎస్ చైర్మన్ ఎడవెల్లి కొండాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ముద్రబోయిన శంకర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సంపత్‌కుమార్ మాట్లాడుతూ వరిధాన్యం రైతులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి శుద్ధి చేసి ఆరబెట్టిన తర్వాత తేమ లేకుండా నేరుగా ఐకెపి కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరలకు అమ్ముకోవాలని సంపత్‌కుమార్ విజ్ఞప్తి చేసారు. రైతులు వారి అవసరాల కోసం వరి కళ్లాల వద్ద బ్రోకర్లకు, క్యాన్‌వాసింగ్ ఏజెంట్లకు తక్కువ ధరలకు అమ్ముకుని మోసపోవద్దని రైతులకు విజ్ఞప్తి చేసారు. సన్న వరిధాన్యం పండించిన రైతులు ప్రభుత్వ నిబంధలనకు లోబడి ధాన్యాన్ని తీసకువస్తే నిబంధనలకు లోబడి 500 బోనస్ లభిస్తుందని, నిబంధనలు ఉల్లంఘిస్తే సంపత్ వివరించారు. ఈ కార్యక్రమంలో కారోబార్ పదాల మధుసూదన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు పుల్ల రాధ, బిజెపి మండల పార్టీ నాయకురాలు పంజాల లక్ష్మీ, ఐకెపి నిర్వాహకురాలు కన్నం మణెమ్మ, రైతులు కాల్వ రాంరెడ్డి, సాంబశివరెడ్డి, గన్ను అశోక్, లక్ష్మారెడ్డిలతో పాటు పలువురు రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# గోరక్షకులపై దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం

**-రజాకార్ల అజెండాను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**-బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



గోరక్షకులపై దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం అన్నారు. గోరక్షకుడు ప్రశాంత్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ జిల్లా అడిషనల్ కలెక్టర్‌కి శుక్రవారం బిజెపి నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోమాత రక్షణ కోసం కృషి చేస్తున్న ప్రశాంత్‌పై జరిగిన దాడి కేవలం వ్యక్తిపై కాకుండా ఆ విలువలపై దాడి చేయడమేనని, ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని అన్నారు. అదేవిధంగా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక హిందూ దేవాలయాలపైన, దేవుళ్లపైన, గోరక్షకులపైన గోహంతకుల ఆగడాలు ఎక్కువైపోతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా రజాకార్ల అజెండాను అమలు చేస్తుందన్నారు. గోరక్షకుని దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బెజ్జంకి దిలీప్ కుమార్, అమరగాని ప్రదీప్, నిర్మల, మాహేందర్ యాదవ్, శివంగారి సతీష్, అక్కెనపల్లి క్రాంతి, పర్స సమయ్య, వెంకటకృష్ణ, మిట్టపల్లి ప్రవీణ్, నల్ల మనోహర్ రెడ్డి, చాతరాజు రమేష్, బండ కరుణాకర్, మొర మనోహర్, ముత్యాల సంతోష్, రమేష్, జెట్టి రాజు, నూనెటి వెంకటేష్, సోడ బాబు తదితరులున్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారానికి టిబిజికెఎస్ ఎల్లప్పుడూ ముందుంటుంది

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి టిబిజికెఎస్ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని యూనియన్ కేంద్ర సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య అన్నారు. శుక్రవారం సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ గని కార్మికులను టిబిజికెఎస్ నాయకులు కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సింగరేణిలో కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు విఫలం అయ్యాయని, యాజమాన్యం తొత్తులుగా మారాయని అన్నారు. అనేక హామీలు ఇచ్చిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించి కార్మికులకు ద్రోహం చేసే విధంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. సింగరేణి కార్మికులపై ప్రేమతో గత కెసిఆర్ ప్రభుత్వం జాతీయ కార్మిక సంఘాలు పోగొట్టిన డిపెండెంట్ ఎంప్లాయిమెంట్‌ను పునరుద్ధరించి కార్మికులకు మేలు చేస్తే దొంగ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హక్కును రద్దు చేసే విధంగా గత ఏడు నెలలుగా మెడికల్ బోర్డ్ నిర్వహించకుండా జాప్యం చేస్తు



దన్నారు. కారుణ్య నియామకాలు కొనసాగేలా టిబిజికెఎస్ పోరాడుతుందని, కార్మికులు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పర్లపల్లి రవి, వడ్డెపల్లి శంకర్, పోలాడి శ్రీనివాస రావు, వాసర్ల జోసెఫ్, మోదుంపల్లి రాజేశం, అంబటి శ్రీనివాస్, ఆకారపు వంశీ, తోట రాజేష్, కోటి లింగం, చంద్రకాంత్, భారత్, సారయ్య నాయక్, అడ్డగట్ల గోపి, నూతి రాజ్‌కుమార్, రహమాన్, పులిపాక శంకర్, అప్సర్ పాషా తదితరులున్నారు.

# శిథిలావస్థకు చేరుకున్న సొసైటీ భవనం

గోదావరిఖని, ప్రభాతవార్త:



పాలకుర్తి మండలంలోని ఎల్కపల్లి గ్రామంలో సుమారు 40 సంవత్సరాల క్రితం నిర్మించిన సొసైటీ భవనం ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని గ్రామస్తులు, నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూవ్‌మెంట్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ మహేందర్ గౌడ్ తెలిపారు. ఆ భవనం ప్రక్కనే ప్రభుత్వ పాఠశాల, గ్రామ పంచాయతీ కార్యాలయం, ప్రజలకు అత్యవసరమైన వాటర్ ప్లాంట్ ఉండడం వల్ల ప్రతిరోజూ విద్యార్థులు, గ్రామస్తులు అటు గుండా వెళ్తున్నారని, ఇటీవల ఆ భవనంలో పాములు, విష కీటకాలు తిరుగుతున్నాయని, దీంతో ప్రజల్లో ఆందోళన నెలకొందని తెలిపారు. ఏ సమయంలోనైనా గోడలు కూలిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. దీనిపై సంబంధిత అధికారులు ఈ భవనాన్ని తక్షణమే పరిశీలించి భద్రత చర్యలు తీసుకోవాలని, అవసరమైతే కూల్చివేయించి ఆ స్థలాన్ని ప్రజా ప్రయోజనాలకు పునర్నిర్మించాలని జిల్లా కలెక్టర్‌కు శుక్రవారం మహేందర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# సింగరేణి ఆర్జీ 2లో పూర్తి చేసుకున్న పలు నిర్మాణాలను ప్రారంభించిన జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో పూర్తి చేసుకున్న పలు నిర్మాణాలను జిఎం బి.వెంకటయ్య శుక్రవారం ప్రారంభించారు. జిఎం కార్యాలయంలో మహిళా ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రెష్, రెస్ట్ హాల్‌ను, జిఎం ఆఫీస్ కార్యాలయ సిబ్బంది వాహనాల కొరకు ఏర్పాటు చేసి పార్కింగ్ షెడ్‌ను ప్రారంభించారు. అదేవిధంగా మహాత్మ గాంధీనగర్‌లో మల్టీ పర్పస్ హాల్‌ను, సివిల్ డిపార్ట్మెంట్‌లో మల్టీ పర్పస్ హాల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఎఐటి యుసి బ్రాంచ్ నాయకులు జిగురు రవీందర్, ఎస్ఓటు జిఎం ఎం.రాముడు, ఏరియా అధికార ప్రతినిధి, డిజిఎం పర్సనల్ అరవింద్ రావు, డిజిఎం సివిల్ ధనుంజయ, ఏరియా ఇంజనీర్, ఎజిఎం సుజన్ మెహర్, ఏరియా రక్షణాధికారి సంతోష్, డిజిఎం ఫైనాన్స్ రామచంద్ర, ఐటి మేనేజర్ అశ్విని తదితరులున్నారు.

# కాంట్రాక్టు ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 2లోని ఓసిపి 3 వి9 సుషీ ప్రణవ్ ఓబి ఆఫ్ లోడిరగ్ క్యాంప్‌లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్ఓటుజిఎం ఎం.రాముడు హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు కాంట్రాక్టు కార్మికులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి, డిజిఎం పర్సనల్ అరవింద్ రావు, ఎఐటియుసి బ్రాంచ్ నాయకులు జిగురు రవీందర్, ఏరియా రక్షణాధికారి సంతోష్, ఓసిపి 3 ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ్ హరిజన్, మెడికల్ సూపరింటెండెంట్ మహిపాల్, డాక్టర్ రామలక్ష్మి, ఓసిపి 3 సేఫ్టీ ఆఫీసర్ లక్ష్మణ్ రావు, ఫేస్ 2 ఇన్‌ఛార్జి దండు రాములు, ఓసిపి 3 సంక్షేమాధికారి అజీజ్, వి9 సుషీ, మేనేజర్ హరికృష్ణ తదితరులున్నారు.




# పెద్దపల్లి వార్త



# సింగరేణి స్కూల్‌ను సందర్శించిన కార్పొరేట్ జిఎం

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి సెక్టార్ 2 హైస్కూల్‌ను సంస్థ కార్పొరేట్ ఎడ్యూకేషనల్ జిఎం వెంకటచారి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్ రెడ్డి, హెడ్‌మాస్టర్ సంతోష్ కుమార్ ఆయనకు పూలబొకే అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎడ్యూకేషనల్ కార్పొరేట్ జిఎం సమావేశం ఏర్పాటు చేసి, పాఠశాలలోని సమస్యలను, కావాల్సిన అవసరాలను అడిగి తెలుసు కున్నారు. సింగరేణి పాఠశాలలో విద్యార్థుల అడ్మిషన్లు, ఉపాధ్యాయుల రికార్డులు పరిశీలించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచు కొని వారి ప్రగతి కోసం ఈ విద్యా సంవత్సరం పదవ తరగతిలో నూటికి నూరు శాతం మంచి ఫలితాలు సాధించాలని, దానికి తగిన సహాయ సహకా రాలు అందిస్తామని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి కూడా ఒక లక్ష్యం పెట్టుకొని లక్ష్య సాధనకోసం అహర్నిశలు కష్ట పడాలని సూచించారు.

# కుమారుని జ్ఞాపకార్థం నిత్యవసర సరుకుల అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త:



ప్రమాదానికి గురై అచేతన స్థితిలో ఉన్న గోదావరిఖని గంగానగర్‌కు చెందిన మమతగిరి సతీష్ కుటుంబానికి సిరిపురం శ్రీనివాస్ మమత దంపతులు తమ కుమారుడు సిరిపురం వంశీ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం నెలకు సరిపడా సరుకులను శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సతీష్ తల్లి శోభమ్మ, భార్య ఉమతోపాటు శ్రీనివాస్ కుటుంబ సభ్యులు వాణి, కళాకారులు మేజిక్ రాజా, కాసిపాక రాజమౌళి, బోడకుంట వెంకట్రాజం, వెంకటలక్ష్మి, మాదరి వాసు, బీరుక లక్ష్మణ్, చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా అందె సదానందం

గోదావరిఖని, ప్రభాతవార్త:



తెలంగాణ జాగృతి సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా అందె సదానందం నియమితులయ్యారు. తెలంగాణ జాగృతిలో పలు పదవులకు నియామకాలు చేపడుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో తెలంగాణ జాగృతి రాష్ట్ర సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా గోదావరిఖనికి చెందిన అందె సదానందంను నియమిస్తూ ఉత్తర్వులు పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి రాష్ట్ర సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా తనను నియమించినందుకు జాగృతి అధ్యక్షురాలు కల్వ కుంట్ల కవితకు అందె సదానందం కృతజ్ఞతలు తెలిపారు.

# జి ఏస్ టి తగ్గింపు తో రైతులకు ఒక్కో ట్రాక్టర్ పై 40 వేల నుండి లక్ష రూపాయలు ఆదా

### బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త,** జీఎస్టీ తగ్గింపు రైతులకు వరంగా మారిందని ఒక్కో నూతన ట్రాక్టర్ కొనుగోలు పై ఏడు శాతం పన్నులు తగ్గడంతో ఒక్కో ట్రాక్టర్ పై నలభై వేల నుంచి లక్ష రూపాయల వరకు ధర తగ్గి రైతులకు మేలు కలుగుతుందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. బీజేపీ నిర్వహిస్తున్న జీఎస్టీ సంబరాల మాసోత్సవం లో భాగంగా బిజెపి చొప్పదండి రూరల్ శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు చొప్పదండి పట్టణంలోని ట్రాక్టర్ షోరూమ్ సందర్శించారు. ఈ సందర్భంగా నూతన ట్రాక్టర్ కొనుగోలు చేస్తున్న రాగంపేట గ్రామానికి చెందిన సింగసాన్ని కనకయ్య ను శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించి అతని అనుభవాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిటిసి ఫోరం మాజీ అధ్యక్షులు, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు జీఎస్టీ తగ్గింపుతో 19 వేల కోట్ల రూపాయల ఆదా కలుగుతుందని తెలంగాణ లో ఉన్న 84 లక్షల కుటుంబాలలో సగటున ఒక్కో కుటుంబానికి ఏటా 10 వేల నుండి 30 వేల రూపాయలు జీఎస్టీ తగ్గింపు తో ఆదా కలుగుతుందని కృష్ణారెడ్డి వివరించారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి



చేపూరి సత్యనారాయణ స్థానిక సంస్థల మండల కన్వీనర్ సింగిరెడ్డి భూమిరెడ్డి , జిల్లా కౌన్సిల్ సభ్యులు మాజీ ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య, గన్ను నరసింహారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ విలాసాగరం అంజయ్య, రాపల్లి శ్రీనివాస్ , దామర మధుసూదన్ రెడ్డి, తాళ్లపల్లి రవి, గుండె వెంకటేష్, గొల్లపల్లి మునీందర్, మేకల రాములు, రాజేశం, సింగసాని నాగయ్య, కొమురయ్య, మల్లేశం, పోచమల్లు, సతీష్, ముత్యాల ప్రకాష్, కత్తెర్ల రాములు, కొమల్ల అంజయ్య,భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## విధిగా వైద్య పరీక్షలను చేయించుకోవాలి

### మండల వైద్యాధికారి డాక్టర్ కీర్తన



**చొప్పదండి ప్రభాతవార్త,** అనారోగ్య సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు చొప్పదండి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య పరీక్షలను తప్పకుండా చేయించుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ కీర్తన సూచిం చారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని కుమారి వాడలో నిర్వ హించిన వైద్య శిబిరంలో వారు పాల్గొని రోగులను పరీక్షి ంచి నా సందర్భంగా మాట్లాడారు జ్వరం ఆనవాళ్లు ఉన్నవారు ఇతర రుగ్మతలు ఉన్నవారు తప్పకుండా వైద్య పరీక్షలను ఉచితంగా పొందాలని కోరారు ఈ సందర్భంగా పలువురికి మందులను అందజేశారు ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సురేందర్ సిహెచ్ వెంకటస్వామి సూపర్వైజర్లు శ్రీదేవి జాకీర్ హుస్సేన్ ఏఎన్ఎం నల్లల పుష్పలత ఆశ వర్కర్లు పలువురు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

## విద్యుత్ ఆదాకు, భద్రతకు పొలం బాట

### పసునూర్ రైతులకు అవగాహన

**భీమారం, ప్రభాతవార్త :** విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో భీమారం మండలం మన్నెగూడెం సెక్షన్ పరిధిలోని పసునూర్ గ్రామంలో నిర్వహించిన ఖివిద్యుత్ శాఖ వారి పొలం బాటఖి కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయుక్తంగా నిలిచింది. విద్యుత్ భద్రత, పొదుపు పద్ధతులపై అధికారులు రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సహాయక కార్యనిర్వాహక ఇంజనీర్ బండారి అశోక్ మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల నివారణకు రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మోటార్లకు తప్పనిసరిగా ఫైబర్ స్టార్టర్ బాక్సులు అమర్చుకోవాలని, దీనివల్ల షాక్ ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. మోటార్లకు కెపాసిటర్లు వినియోగించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కెపాసిటర్లు వాడటం ద్వారా విద్యుత్ ఆదా అవుతుందని, తద్వారా విద్యుత్ బిల్లులు తగ్గడంతో పాటు, మోటార్ యొక్క మన్నిక (లైఫ్ స్పాన్) కూడా ఎక్కువ కాలం ఉంటుందని రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మీకు ఎటువంటి విద్యుత్ సమస్యలు ఉన్నా, తక్షణమే మా దృష్టికి తీసుకు రావాలన్నారు. విద్యుత్ శాఖ ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉంటుం దని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మన్నెగూడెం సబ్ ఇంజనీర్ హరి ప్రసాద్, లైన్ ఇన్స్పెక్టర్ యూసఫ్ హుస్సేన్, లైన్ మెన్ రాజేష్, అసిస్టెంట్ లైనమెన్ రాజేందర్, కాంట్రాక్టర్ మనోజ్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ లచ్చు నాయక్, గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



## తెలంగాణను గ్లోబల్ ఇన్నోవేషన్ హాబ్ గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి

### రాష్ట్రంలో ఉమ్మడిగా పరిశోధనలు, ప్రాజెక్టులు చేపడదాం

### ప్రఖ్యాత 'మోనాష్' యూనివర్సిటీ ప్రతినిధులకు ఆహ్వానం

### ఆస్ట్రేలియా పర్యటనలో మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక భేటీ



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** అడ్వాన్స్డ్ టెక్నాలజీస్, గ్లోబల్ హెల్త్ ఇన్నోవేషన్, లైఫ్ సైన్సెస్, బయో టెక్నాలజీ, మెడికల్ డివైసెస్, సస్టైనబుల్ ఇంజనీరింగ్, క్రిటికల్ మినరల్స్ రీసెర్చ్ తదితర రంగాల్లో వినూత్న ఆవిష్కరణల కోసం తెలంగాణతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని మెల్‌బోర్న్‌లోని ప్రఖ్యాత 'మోనాష్' యూనివర్సిటీ ప్రతినిధులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆహ్వానించారు. ఇక్కడి ప్రముఖ విద్యా సంస్థలను భాగస్వామ్యం చేస్తూ జాయింట్ రీసెర్చ్ ప్రోగ్రామ్స్, ప్రాజెక్టులు, ఫ్యాకల్టీ, స్టూడెంట్ ఎక్స్ఛేంజ్‌లు, కోఇన్నోవేషన్ ఇనిషియేటివ్స్ ను చేపట్టాలని కోరారు. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా ఆయన శుక్రవారం మెల్బోర్న్ లోని ప్రఖ్యాత 'మోనాష్' యూనివర్సిటీని సందర్శించారు. అనంతరం ఉమ్మడి పరిశోధన, ఇన్నోవేషన్ బేస్డ్ కొలాబరేషన్, అకడమిక్ ఎక్స్ఛేంజ్ , స్టార్టప్ ల భాగస్వామ్యం తదితర అంశాలపై యూనివర్సిటీ ప్రతినిధులతో చర్చించారు. అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణను 'గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్ గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, ఏఐ ఇన్నోవేషన్ హబ్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ క్వాంటం కంప్యూటింగ్, తెలంగాణ డేటా ఎక్స్ఛేంజ్, టీ హబ్, టీ వర్క్స్ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో వినూత్న ఆవిష్కరణలు, పరిశోధనలకు ఈ భాగస్వామ్యం మరింత ఊతమిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. "గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్" మారేందుకు అవసరమైన ఎకో సిస్టం కలిగిన తెలంగాణ లాంటి రాష్ట్రాలతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నట్లు యూనివర్సిటీ అకడమిక్ అఫైర్స్ వైస్‌ప్రోవోస్ట్ ప్రొఫెసర్ మ్యాథ్యూ గిలెస్పీ వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఉమ్మడి పరిశోధనలు, సంయుక్త ప్రాజెక్టులను చేపట్టేందుకు వీలుగా రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసుకుంటామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీన్ రీసెర్చ్ ప్రొఫెసర్ లే హై వూ, డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ క్రిస్టోఫర్ థామ్సన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ శిక్షణ తరగతులకు బయలుదేరిన జగిత్యాల జిల్లా యాదవ సంఘ నాయకులు

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**

యాదవులను రాజకీయ పరంగా చైతన్యం చేయడానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా యాదవ సంఘం జిల్లా కన్వీనర్ సొగాని కొమురయ్య యాదవ్ ఆధ్వర్యంలో కరీంనగర్లోని ఫార్మ్ అరవింద రిసార్ట్ లో నిర్వహించనున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా యాదవుల రాజకీయ శిక్షణ తరగతులకు యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బల్కం మల్లేష్ యాదవ్, యాదవ సంఘం జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులడు గనవేని మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులకు జగిత్యాల జిల్లా యాదవ సంఘ నాయకులు బయలుదేరారుఈ కార్యక్రమంలో కోల కిషన్, దానవేణి మల్లేష్, అలిశెట్టి భుచ్చి రాములు, కడ భూమయ్య,గనవేని అశోక్ బొల్లి రాజు, కుమార్ యాదవ్ నక్క నరేష్, రామాంజనేయులు తదితరులు ఉన్నారు.




## వెలిచాలలో హైమాస్ట్ లైట్లు ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి

**రామడుగు ప్రభాతవార్త,**



మండల పరిధిలోని వెలిచాల గ్రామంలో హైమాస్ట్ లైట్లను స్విచ్ ఆన్ చేసి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి లు ప్రారంభించారు ఈ మేరకుసుడా నిధులు 20 లక్షలతో జగిత్యాల రోడ్డు నుండి వెలిచాల గ్రామం వరకు హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయగా వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ పలు అభివృద్ధి పనులకు సుడా నిధులు చైర్మన్ నరేందర్ రెడ్డి వైస్ చైర్మన్ ప్రఫుల్ దేశాయ్ లతో చర్చించి మంజూరు చేపిస్తున్నామని రాబోయే రోజుల్లో చొప్పదండి నియోజకవర్గానికి సుడా పరిధిలో మరిన్ని అభివృద్ధి పనులకు సుడా నిధులు కేటాయించాలని సూచించారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అవసరమైన చోట అదేవిధంగా మంత్రుల మరియు ఎమ్మెల్యేల సూచనల మేరకు తప్పకుండా అభివృద్ధి నిధులు కేటాయిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వీర్ల వెంకటేశ్వర్ రావు మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,జవాజీ హరీష్,వీర్ల నర్సింగ రావు, కాడే శంకర్, ముచ్చె సుధీర్ డిఈ రాజేందర్ ప్రసాద్,ఏఈ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్రలేఖనంలో జిల్లా స్థాయిలో రెండో బహుమతి పొందిన వసతి గృహ విద్యార్థి

**చొప్పదండి ప్రభాతవార్త,**



చొప్పదండి పట్టణంలోని షెడ్యూల్ కులాల సమీకృత వసతి గృహంలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి జిల్లా స్థాయిలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో పాల్గొని రెండవ స్థానాన్ని సాధించినట్లు వసతి గురుగా సంక్షేమ అధికారి సత్యనారాయణ తెలిపారు ఈ మేరకు నషాముక్తభారత్ అభియాన్ లో భాగంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ విద్యార్థి పట్టణంలోని హరికిషన్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుండి పాల్గొని మత్తు పదార్థాలపై జరిగే ప్రమాదాలపై అవగాహన కలిగే విధంగా చిత్రాన్ని చిత్రించడంతో ఆయనను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి పాఠశాల సిబ్బంది వసతి గృహ సంక్షేమ అధికారి సత్యనారాయణ ఉపాధ్యాయ వర్గం విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు చిత్రలేఖనంలో అత్యున్నతంగా తీర్చిదిద్దిన ఆర్ట్ మాస్టర్ చంద్రశేఖర్ను అభినందించారు

# ఇందిరమ్మ రాజ్యంలోనే పేదల ఇంటి కల సాకారం

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**-ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశంలో లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించిన ప్రభుత్వ విప్**

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:


పేదవాడి సొంత ఇంటి కల ఇందిరమ్మ రాజ్యంలోనే నెరవేరుతున్నదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారువేములవాడ అర్బన్ మండలం గుర్రం వాని పల్లి లో శుక్రవారం ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు గుర్రం గౌతమి, సతీష్ రెడ్డి లకు నూతన వస్త్రాలు అందించారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పేదవారి ఇంటింటి కల నెరవేరుతుందని అన్నారు. గత ప్రభుత్వం పేదవారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని మోసం చేసిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని అన్నారు. నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అందులో అన్ని నిర్మాణ దశలో



కొనసాగుతున్నాయని కొందరు గృహప్రవేశాలు పూర్తి చేశారని పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిల్లి కనకయ్య, గ్రామ కాంగ్రెస్ నాయకుడు కంది రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఎర్రం ఆగయ్య తదితరులు పాల్గొన్నారు

## అకాల వర్షానికి తడిచిన ధాన్యం

రుద్రంగి ప్రభాత వార్త:





రుద్రంగి మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో అరబోసిన వరి ధాన్యం తడిచిపోయింది.మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో, సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అరబోసిన ధాన్యం తడిసి పోగా, మరికొందరిధాన్యం వర్షానికి కొట్టుకపోయింది. మ్యాచర్ వచ్చిన ధాన్యంను ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. మార్కెట్ యార్డులో రైతుల పంటకుఅనుగునంగా టార్పలిన్ కవర్ ఇవ్వకపోవడంతో మ్యాచర్ వచ్చిన ధాన్యం అకాల వర్షానికి తడిసి పంట నష్టపోతామని రైతులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వర్షానికి తడిచిన ధాన్యంను కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

## అంధకారంలో ధాన్యం కొనుగోలు కేంద్రం

-లైట్ల ఏర్పాట్లలో అధికారుల విఫలం

-చీకటిలో కేంద్రంలో రైతుల అవస్థలు

కోనరావుపేట రూరల్, ప్రభాతవార్త:



కొనుగోలు కేంద్రంలో లైట్లు ఏర్పాటు చేయకపోవడంతో అంధకారంగా మారింది. రాత్రిపూట చిరుజల్లులు పడడంతో ధాన్యమును కాపాడుకు నేందుకు రైతులు అగచాట్లు పడ్డారు. కేంద్రం ప్రారంభం రోజునే అధికారులు సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని సుద్దాల గ్రామంలో కొలనూరు సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో లైట్లు ఏర్పాటు చేయకపోవడం వల్ల అంధకారంగా మారింది.సాయంత్రం వేళ చిరుజల్లు కురి యడంతో దాన్యం తడవకుండా రైతులు చీకటి లోనే అవస్థలు పడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రంలో లైట్ల ఏర్పడుతో పాటు తాగునీటిని సౌకర్యం కల్పించాలని రైతులు కోరుతున్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగాలి

ఎస్సై రమేష్

చందుర్తి అక్టోబర్24 ప్రభాత వార్త:



విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని చందుర్తి ఎస్సై రమేష్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమాల్లో భాగంగా చందుర్తి పోలీసుల ఆధ్వర్యంలో చందుర్తి మండలం నర్సిం గాపూర్, మల్యాల గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 6 నుండి 10 తరగతి వరకు విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలన పై వ్యాస రచన పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ ఐ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో ముం దుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల , ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జీతాలు ఇవ్వండి సార్

ఎంపీడీవోకు ఫీల్డ్ అసిస్టెంట్ల వినతి

ప్రభాత వార్త కొనరావుపేట:



మూడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల ఎంపీడీవో శంకర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు వెంటనే జీతాలు అందిం చాలని కోరారు ఈ సందర్భంగాఫీల్డ్ అసిస్టెంట్ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... గత మూడు నెలలుగా జీతాలు లేక తీవ్ర ఇబ్బం దులు పడుతున్నామని, కుటుంబం పోషించుకోవాలంటే వేతనాలు రావాలని పండగ పూట కూడా ఇబ్బందులు పడ్డామని జిల్లా ఉన్నతాధికారులకు విన్నవించి తమకు వేతనాలు చెల్లించాలని ఆయన అన్నారు ఈ కార్యక్ర మంలో , ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం కోశాధికారి తాడు తిరుపతి, వైస్ ప్రెసి డెంట్ సరిత,జిల్లా కార్యవర్గ సభ్యుడు తాళ్ళపల్లిశశికాంత్,సహాయ కార్యదర్శి నరేష్ , ఫీల్డ్ అసిస్టెంట్ల తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్విని చేసుకోవాలి

**రుద్రంగి మార్కెట్ కమిటీ ఛైర్మన్ చెలకల తిరుపతి**

చందుర్తి అక్టోబర్ 24 ప్రభాతవార్త:

రైతులు దళారులకు దాన్యం విక్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని రుద్రంగి మార్కెట్ కమిటీ ఛైర్మన్ చెలుకల తిరుపతి అన్నారు. చందుర్తి మండల కేంద్రంతో పాటు మల్యాల,కట్ట లింగంపేట గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ ఛైర్మన్ చెలుకల తిరుపతి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ ఛైర్మన్ బొజ్జ మల్లేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంంటి రామస్వామి డైరెక్టర్లు ఇందూరి మధు, కత్తి శంకర్, శ్రీనివాస్ డీపీఎం శ్రీనివాస్, ఏపీఎం పవన్ కుమార్, వ్యవ సాయ అధికారి దుర్గరాజు, వివో ఏలు, రైతులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## జీతం ఇక్కడ, విధులు అక్కడ ఎలా..?

**-బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిరిగిరి రామచందర్**

**-రాజన్న ఆలయంలో జీతం తీసుకుంటూ యాదగిరిగుట్టలో విధులు నిర్వహిస్తున్న డీఈవో....!**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



వేములవాడ రాజన్న ఆలయంలో వేతనాన్ని పొందుతూ యాదగిరి గుట్టలో అధికారి ఎలా విధులు నిర్వహించడానికి అనుమతి స్తున్నారని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు, మాజీ కౌన్సిలర్ సిరిగిరీ రామ చందర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లా డుతూ వేములవాడ రాజన్న ఆలయంలో డీఈవోగా పదోన్నతి కల్పించిన ప్రతాప నవీన్ యాదగిరిగుట్టలో విధులు నిర్వహిస్తు న్నారని తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయంలో వేతనాన్ని తీసుకుంటూ యాదగిరిగుట్టలో విధులు నిర్వహించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రాజన్న ఆలయ అభివృద్ధిలో ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ కొనసాగాల్సి ఉండగా ఆ స్థాయి అధికారులు ఇక్కడ నియమిం చకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. వేములవాడలో ఖాళీగా ఉన్న డీఈవో పోస్టును వెంటనే భర్తీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## గోహంతకులపై పీడీ యాక్ట్ నమోదు చేయాలి

**-వేములవాడ విశ్వహిందూ పరిషత్ డిమాండ్**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



హిందువులు పూజించే గోమాత పట్ల మొన్నటి రోజున హైదరాబాద్ ప్రాంతంలో అక్రమంగా తరలిస్తున్న గోవులను రక్షించిన గో రక్షకులపై దాడి చేయడం యావత్ గో ప్రేమికులు, గోభక్తులు భయభ్రాంతులకు లోనయ్యారనీ వేములవాడ విశ్వహిందూ పరిషత్ నాయకులు గడప కిషోర్ రావు అన్నారు.గోరక్షకులపై దాడి చేసిన వారిపై పిడి యాక్ట్ నమోదు చేయాలని, గోవులను రక్షించాలని వేములవాడ తహసిల్దారుకు వినతి పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా గోహంతకుల పై పీడియాట్ నమోదు చేసి, గోవద శాలలను తొలగించి, అలాగే గోరక్ష కమిటీలు వేసి ఆవులను, కోడెలను సంరకించాలని డిమాండ్ చేశారు ఇట్టి కార్యక్రమంలో గడప కిషోర్ రావు, నాగుల రాము గౌడ్, గౌరిశెట్టి శ్రీనివాస్,రేగుల లక్ష్మణ్,మహేష్ ,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# యువత పోలీసులకు సహకరిస్తూ సమాజాభివృద్ధికి బాధ్యతగా వ్యవహరించాలి

**-పెద్దపల్లి డిసిపి కరుణాకర్, ఎసిపి గజ్జి కృష్ణ**

**-పెద్దపల్లి పోలీస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం**

పెద్దపల్లి, ప్రభాతవార్త:





సమాజ శ్రేయస్సు, నేరాల నియంత్రణలో యువత పోలీసులకు సహకరిస్తూ సమాజాభివృద్ధికి బాధ్యతగా వ్యవహరించాలని పెద్దపల్లి డిసిపి కరుణాకర్, ఎసిపి గజ్జి కృష్ణ అన్నారు. పోలీసు అమరవీరుల వారోత్స వాల్లో భాగంగా పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ, సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం మెగారక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా డిసిపి కరుణాకర్ హాజరై ఎసిపి గజ్జి కృష్ణతో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రక్తం అనేది జీవితాలను కాపాడడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసుల త్యాగాలను గుర్తు చేస్తూ రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోలీసు తమ విధి నిర్వహణలో ప్రజల రక్షణతోపాటు ఎలాంటి అత్యవసర సమయంలో నైనా, పండగల సమయంలో నైనా ఎల్లవేళలా 24 గంటలు ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణకై పోలీసులు విధులను నిర్వర్తిస్తారని, దాంతోపాటు ప్రజలకు అత్యవసర సమయంలో, ప్రమాద, ఆపద సమయంలో ప్రాణాల రక్షణ కొరకు, తలసేమియా వ్యాధిగ్రస్తులకు అవసరమైన రక్తం కోసం ఇలాంటి కార్యక్రమంలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో సిఐ2 సుబ్బారెడ్డి, మహిళ పోలీస్ స్టేషన్ సిఐ పురుషోత్తం, ఎస్ఐలు జె లక్ష్మణరావు, శ్రీధర్, ప్రవీణ్ కుమార్, నరేష్, లయన్స్ క్లబ్ స్వచ్ఛంద సంస్థ నాయకులు కావేటి రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ విండో, ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తాం

ఎమ్మెల్యే విజయ రమణారావు

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండలం లోని గుండ్లపల్లి,కనగర్తి, పిట్టల ఎల్లయ్యపల్లి, హరిపురం గ్రామాలలో సింగిల్ విండో, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూరైతులు దళారీల చేతుల్లో మోసపోకుండా కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్ముకొని ప్రభుత్వం ఇచ్చిన మద్దతు ధర పొంది రైతులు లాభపడాలని అన్నారు వరి ధాన్యం క్వింటాల్ ఏ గ్రేడ్ రకానికి 2389 రూపాయలు,కామన్ రకానికి 2369 రూపాయలు ప్రభుత్వం నిర్ణయించిందని అదేవిధంగా ధాన్యం మిల్లులకు పోయిన 48 గంటలకే డబ్బులు పడతాయని అలాగే సన్న రకాలకు డబ్బులు వచ్చిన తర్వాత 500 బోనసు తర్వాత పడతాయని వారన్నారు కొనుగోలు కేంద్రాలలో ఒక బస్తాకు 41 కిలోల కాంట వేయాలని గింజ కటింగ్ లేకుండా రైస్ మిల్లుల్లో దించే బాధ్యత నాదని ఎమ్మెల్యే విజయ రమణారావు చెప్పారు బిఆర్ఎస్ నాయకులు ఎన్ని తప్పుడు ఆరోపణలు చేసిన ఈ తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలతో ముందుకు పోతుంది ఏ సంగీ బోనస్ కూడా ఇస్తారని రైతులకు



తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి ఏఎంసి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మాజీ సర్పంచ్ లు ఆకుల మహేందర్ పుప్పాల శంకర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ గోపు నారాయణరెడ్డి మాజీ వైస్ ఎంపీపీ పిట్టల రవీందర్ పార్టీ సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి చింతిరెడ్డి విజేందర్రెడ్డి సీఈవో అంజిరెడ్డి, ఏపీఎం సంపత్, మాజీ ఎంపిటిసి చొప్పరి సారమ్మ రాజయ్య సింగిల్ విండో వైస్ చైర్మన్ తాళ్లపల్లి సదయ్య, సింగిల్ విండో డైరెక్టర్ కొట్టే దేవేందర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమ్ముల బిక్షపతి యాదవ్ పిట్టల కొమురయ్య ఆలయ కమిటీ డైరెక్టర్లు తాళ్లపల్లి శ్రీనివాస్, గంట రమేష్,నాయకులు పుచ్చకాయల వీరన్న, కసిరెడ్డి మహేందర్ రెడ్డి, మచ్చ నర్సింగం కత్తెర్ల రామకృష్ణ తోపాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భస్థ లింగ నిర్ధారణ చేయడం చట్ట రిత్యా నేరం

**డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ వాణిశ్రీ**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



గర్భస్థ లింగ నిర్ధారణ చేయడం చట్ట రిత్యా నేరమని డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వాణిశ్రీ హెచ్చరించారు. పెద్దపల్లి లోని స్కానింగ్ సెంటర్లను శుక్రవారం డిఎం అండ్ హెచ్ఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. డాక్టర్ ప్రసాద్ మెమోరియల్ లీలావతి నర్సింగ్ హోమ్, శ్రీదేవీ ఆసుపత్రి, రమ ఆసుపత్రిలో స్కానింగ్ యంత్రాలను పరిశీలించారు. రిజిస్టర్డ్ గైనకాలజిస్ట్ యే స్కాన్‌లు చేస్తున్నారా, గర్భిణీలకు స్కాన్ చేసిన వివరాల రికార్డ్స్ పరిశీలించారు. ఫారం ఎఫ్ సరిగా నమోదు చేస్తున్నారా లేదా ఆరా తీశారు. స్కానింగ్ కేంద్రాలలో గర్భస్థ లింగ నిర్ధారణ చేయబడదని, ఇక్కడ ఆడ, మగ అని చెప్ప బడదని బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడ పిల్లలు తక్కువగా పుడుతున్నారు అని, లింగ నిర్ధారణ ద్వారా గర్భస్థ శిశువు ఆడ పిల్ల అని తెలుసుకొనే ప్రయత్నం చేయ కూడదు అని, అది చట్ట ప్రకారం నేరం అని అన్నారు. లింగ నిర్ధారణ చేసిన వారికి, అడిగిన వారికి చట్ట ప్రకారం 3 సంవత్సరాలు జెలు శిక్ష 10 వేల రూపాయలు జరిమానా విధించబడుతుందని హెచ్చరించారు. ఏదైనా స్కాన్ కేంద్రంలో ఎవరైనా లింగ నిర్ధారణ చేసినట్టు రుజువు అయితే కఠినమైన శిక్ష పడుతుందన్నారు. వైద్య అధికారి డాక్టర్ లక్ష్మి భవాని, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఎస్.వెంకటేశ్వర్లు ఉన్నారు.

# వేధింపులకు గురి చేసే ఆకతాయిల భరతం పడతాం



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** మహిళలను, విద్యార్థినీలను వేధింపులకు గురి చేసే ఆకతాయిల భరతం పడతామని షీ టీం ఇన్‌ఛార్జి ఎస్ఐ లావణ్య అన్నారు. పెద్దపల్లి శాంతి నగర్‌లోని ట్రినిటీ డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాలపై, యాంటీ డ్రగ్స్ అవగాహన కల్పించారు. జన సమీకరణ ప్రాంతాల్లో షీ టీం నిరంతరంగా గస్తీ కాస్తుందని తెలిపారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు, విద్యార్థినీలు భయపడకుండా 6303923700 నెంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్స్ గురవుతున్నారని, వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్‌కు డయల్ చేయాలని, సోషల్ మీడియా ప్రభావం వలన జరిగే ఇన్సిడెన్స్ గురించి, తల్లి దండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలిపారు. ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మోనిక, సురేష్, స్నేహలత, ప్రిన్సిపాల్ నీతరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## మంథని వార్త



# అనుమతుల్లేని ప్రైవేట్ ఆస్పత్రులు పట్టింపు లేని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు

**-ప్రైవేట్ ఆస్పత్రుల్లో పదో తరగతి ఫార్మసిస్టులు**

**-డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్**

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథనిలో ప్రైవేట్ ఆసుపత్రులు ప్రజల ప్రాణాలతో చెలగాటమా డుతున్నాయని ప్రభుత్వ డాక్టర్లే కోట్ల రూపాయలు పెట్టి ఆస్పత్రులు ఏర్పాటు చేసుకొని వేలల్లో ఫీజులు వసూలు చేయడం కాకుండా పదో తరగతి చదివిన వారిని ఫార్మసిస్టులుగా మెడికల్ దుకాణాలను నడిపిస్తున్నారనీ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గోర్రంకల సురేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పదో తరగతి ఇంటర్ చదివిన విద్యార్థులను తక్కువ జీతానికి పనిలో పెట్టుకుంటున్నారనీ వారితోనే యాంటీబయోటిక్స్ ఇతర మందులు ఇప్పిస్తున్నారని ఫార్మసీ లైసెన్స్ ఉన్న వారి సర్టిఫికెట్లను అద్దెకు తీసుకొని అనర్హులతో మెడికల్ దుకాణాలను కొనసాగిస్తున్నారనీ ఆయన పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవలసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మాత్రం మంథని వైపు చూడటం లేదన్న విమర్శలు ఉన్నాయన్నారు. ఈ మధ్యకాలంలో అనుమతులు లేకుండానే అద్దె భవనం నుండి నూతన భవనంలోకి హాస్పటల్ షిఫ్ట్ చేసి మాత శిశు హాస్పిటల్ కు వచ్చే పేషంట్లె టార్గెట్ గా చేసుకొని ఒక ప్రభుత్వ డాక్టర్ తన సొంత ప్రైవేట్ హాస్పటల్ లో వైద్యం చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారనీ పేర్కొన్నారు .ఇదిలా ఉండగా సరిగ్గా మూడేళ్ల క్రితం మంథనిలో ప్రైవేట్ ఆస్పత్రులు, ల్యాబ్ ల్లో తనిఖీలు నిర్వహించిన జిల్లా వైద్యాధికారులు నేటి వరకు మంథనిలో ప్రభుత్వ అనుమతులు లేకుండా కొనసాగుతున్న పలు ప్రైవేట్ ఆస్పత్రులపై తనిఖీలు చేయక పోవటం లో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ డాక్టర్ల పని నేడు ప్రైవేట్ ఆస్పత్రుల పై ఆశ అన్నట్లుగా మంథనిలో ప్రైవేట్ ఆస్పత్రుల తీరు కొనసాగుతుందన్నారు. మంథనిలోని బ్రిడ్జ సమీపం లో ఉన్న ఓ ప్రైవేట్ ఆస్పత్రి ప్రభుత్వ అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా వైద్యం అందిస్తుందని ఈ మధ్యకాలంలో మంథనిలో మరికొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు ప్రభుత్వ అనుమతి లేకుండా వెలిశాయని పేర్కొన్నారు .ఇప్పటికైనా జిల్లా వైద్యశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి మంథని లోని ప్రైవేట్ ఆస్పత్రులపై విచారణ జరిపి అనుమతి లేని ప్రైవేట్ ఆసుపత్రులను వెంటనే సీజ్ చేసి ప్రభుత్వ నిబంధనలు పాటించే ప్రైవేట్ ఆస్పత్రులకు మాత్రమే అనుమతులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

# ధాన్యం కేంద్రాల్లోనే మద్దత ధర

**-సుద్దాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**

**-ఏఎంసీ చైర్మన్ ఎల్లయ్య**

కోనరావుపేట రూరల్,ప్రభాతవార్త:

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి, ప్రభుత్వం కల్పించే మద్దతు ధర పొందాలని నిజామాబాద్ వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లయ్య సూచించారు. శుక్రవారం మండలంలోని సుద్దాల గ్రామంలో కొలనూర్ సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోవద్దని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. ప్రభుత్వం కల్పించే మద్దతు ధర ఏగ్రేడ్ రూ. 2389లు, సాధారణ రకానికి రూ.2369లు కల్పిస్తుందన్నారు. సన్నరకం ధాన్యంకు క్వింటాల్‌కు రూ.500లు అదనంగా బోనస్ అందిస్తామన్నారు. 17 శాతం తేమ ఉండేలా చూసుకోని కేంద్రానికి ధాన్యం తరలించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, డైరెక్టర్ నాయిని ప్రభాకర్‌రెడ్డి,కాంగ్రెస్‌నాయకులు చేపూరిగంగాధర్, నీరంజన్ రావు, నర్సయ్య, శోభన్, బాల్‌రెడ్డి, సత్యం, బాపురెడ్డి, బాలరాజు, నీరటి సంజీవ్, బుర్ర రమేష్, ఉప్పుల అంజయ్య, వంగాళ శ్రీనివాస్, సుంకరి రెడ్డి, బొడ్డు రమేష్, ఎరవెల్లి విజయ్, నీరటి సురేష్, దొబ్బల దేవయ్య, గంగయ్య, సీఈవో రాజేశం, సిబ్బంది పాల్గొన్నారు.

# గోవధ నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చెయ్యాలి

**-గోరక్షకులకు భద్రత కల్పించాలి**

**-బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్**

బుగ్గారం ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో గోసంరక్షణ గోసంరక్షకులకు భద్రత కల్పించాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొమ్ము రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుగ్గారం మండల కేంద్రంలో సాంబశివ ఆలయ ఆవరణలో ప్రారంభించిన అగస్త్య కామధేను గోశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వంలో ఎంఐఎం గుండాల ఆగడాలు ఎక్కువ అయ్యాయని ప్రభుత్వ అండతో గోరక్షకులపై దాడులు ఎక్కువ అయ్యాయని అన్నారు.గతంలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన రోశయ్య,కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్ అందరూ గోరక్షణ విషయంలో పాలకులు ఫెయిలయ్యారు గతంలో ఓవైసీ సోదరులు చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని అన్నారు.పోలీసును పట్టుకొని చంపిన రియాజ్ ను 24 గంటల్లో పట్టుకున్న పోలీసులు అక్రమ తుపాకీతో గోరక్షకున్ని కాల్చిన ఇబ్రహీంను ఎందుకు పట్టుకోలేక పోయారని ఇక్కడ గాయపడ్డ బాధితుడు హిందువు కాబట్టి పట్టుకోలేదా అని ప్రశ్నించారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు కొరవడ్డాయని దీనికి నైతిక బాధ్యత వహిస్తూ హోమ్ శాఖ నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఒకపక్క రాష్ట్రంలో ఉన్న రౌడీ షీటర్లు అందరూ ౣబ్బ కాంగ్రెస్ పార్టీలలో చేరితే మరికొందరు రౌడీ షీటర్లు సోనూ సింగ్ లాంటి గోరక్షకుల మీద దాడులు చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారికి పరోక్షంగా ప్రభుత్వం సహకరిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గోశాల వ్యవస్థాపకులు అగస్త్య మహారాజ్. ధర్మపురి పట్టణ బిజెపి అధ్యక్షులు గాజు భాస్కర్. తిరుమందాస్ సత్యనారాయణ,మనోజ్, సుంకం ప్రశాంత్. సూరజ్. విలాసారపు పోచారాజు. శివకుమార్. సుంకం తిరుపతి. జగదల వినోద్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ బహుకరణ

ధర్మపురి, ప్రభాతవార్త:



తాను ఉపాధ్యాయునిగా పనిచేసిన పాఠశాలకు ఏదైనా సాయం అందించాలని భావించిన ధర్మపురికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రూ.20 వేల విలువగల కంప్యూటర్ ను బహుకరించారు. ధర్మపురికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు కొరిడె విశ్వనాథం గతంలో ధర్మపురి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించారు. ప్రస్తుత ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న పెండ్యాల మహేందర్ విజ్ఞప్తి మేరకు విశ్వనాథం ఇట్టి కంప్యూటర్ ను శుక్రవారం పాఠశాలకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మంత్రి సాయం

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురి మండలం, తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త శాతాల్ల నారాయణ కొద్ది రోజుల క్రితం మృతి చెందగా,మృతుడి కుటుంబానికి రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రూ.25 వేలు సాయం అందించారు. నారాయణ మరణించిన మరునాడు మంత్రి లక్ష్మణ్ కుమార్, మృతుని కుటుంబాన్ని పరామర్శించి,కర్మ కాండ కార్యక్రమానికి తన వంతు సహాయం అందిస్తానని వారికి హామీ ఇచ్చారు.ఇచ్చిన హామీ మేరకు లక్ష్మణ్ కుమార్ రూ.25 వేలు నగదును స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలకు పంపించగా, శుక్రవారం వాటిని మృతుని కుటుంబానికి అందించారు.

## కట్నం కోసం వేధింపులు

రూరల్ పోలీస్ స్టేషన్లో మహిళ ఫిర్యాదు

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామానికి చెందిన కట్కూరి స్వప్న 38 వెంకటేష్ ను ప్రేమ వివాహం చేసుకొనగా, గత కొద్ది కాలంగా తన భర్త కట్కూరి వెంకటేష్ తండ్రి నారాయణ వారి కుటుంబ సభ్యులు స్వప్నను వరకట్నం డబ్బుల కోసం మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నారంటూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకున్న జగిత్యాల రూరల్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## వ్యక్తిగత డ్రైవర్ ను పరామర్శించిన మంత్రి అడ్లూరి

పెగడపల్లి, ప్రభాతవార్త:



రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వ్యక్తిగత డ్రైవర్ చందును మంత్రి శుక్రవారం పరామర్శించారు. వ్యక్తిగత డ్రైవర్ చందు తల్లి నరసమ్మ పెగడపల్లి మండలం లేగలమర్రి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందడంతో ల్యాగలమర్రి గ్రామానికి మంత్రి లక్ష్మణ్ కుమార్ వెళ్లి నర్సమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించి చందు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మంత్రి వెంట నాయకులు ఓరుగల శ్రీనివాస్, కడారి తిరుపతి, కొమురయ్య,మందపల్లి అంజయ్య, ఇస్లావత్ రవి నాయక్, దుబ్బ రాజ్ తదితరులు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గాదారి కిషోర్ దిష్టిబొమ్మ దగ్ధం

బుగ్గారం ప్రభాతవార్త:



అట్లూరి లక్ష్మణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గాదారి కిషోర్ దిష్టి బొమ్మ బుగ్గారం ప్రధాన కుండలి వద్ద దగ్ధం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దళిత సంఘాలు నాయకులు టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ చౌరస్తా వరకు గాదరి కిషోర్ దిష్టిబొమ్మ ను శవయాత్ర చేపట్టి దహనం చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## మహిళల భద్రతపై విద్యార్థులకు అవగాహన

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మహిళల భద్రత, మాదకద్రవ్యాల నియంత్రణపై మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షీ టీం సభ్యురాలు సుజాత హాజరయ్యారు. విద్యార్థులను ఉద్దేశించి ఆవిడ మాట్లాడుతూ విద్యార్థులు ఏదైనా అన్యాయానికి గురైనప్పుడు బాధపడకుండా గోల్డెన్ సర్కిల్ స్టార్ ఫర్ ఫియర్ మంకీ మైండ్ తెరపిల ద్వారా ఒత్తిడి నుంచి బయటపడవచ్చు అన్నారు. విద్యార్థులు సామాజిక మాధ్యమాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు.ఫోక్సో చట్టం గురించి వివరించారు. ఇంపాక్ట్ ఫౌండేషన్ ట్రైనర్ శ్రీనివాస్ విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ కు అలవాటు అయిన వారు ఎవరైనా ఉంటే వారి వివరాలను 1908 నెంబర్‌కు ఫోన్ చేసి తెలుపాలని విద్యార్థులు జీవిత లక్ష్యాలు సాధించే విధంగా అనేక ప్రేరణ కలిగించే నిజ జీవిత సంఘటనను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఏనుగుల మల్లయ్య, స్టూడెంట్ కౌన్సిలర్ రాంప్రసాద్ మరియు కళాశాల అధ్యాపకులు ప్రసాద్ రాజు తిరుపతి బాలరాజు నాగలక్ష్మి శ్రీనివాస్ రత్నాకర్ , సంతోష్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

## గొల్లపల్లి పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్

గొల్లపల్లి, ప్రభాతవార్త:



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గొల్లపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థినిలు హాజరయ్యారు. పోలీస్ స్టేషన్లోని ఎస్‌హెచ్ఓ, రిసెప్షన్ సెంటర్, లాకప్, బెల్ ఆఫ్ ఆర్మ్స్, విహెచ్ఎఫ్ సెట్,100 డైల్ పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎస్సై కృష్ణ సాగర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని, అందరూ ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థినిలు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

సీఐ రాం నరసింహారెడ్డి


**ధర్మపురి, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండా లని ధర్మపురి సిఐ రాం నరసింహారెడ్డి అన్నారు .పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం సిఐ రాం నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు కార్యక్రమంలో



పాల్గొనగా వారికి ఆయుధాల పేర్లు, ఎస్ హెచ్ ఓ కార్యాలయం, లాకప్,వి హెచ్ ఎఫ్ సెట్,డయల్ 100 సేవలు తదితర అంశాలపై ప్రత్యక్షంగా తెలుసుకునేలా అవగాహన కల్పించారు. ఈ సం దర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండే మంచి అల వాట్లు అలవర్చుకోవాలని, ఉన్నత లక్ష్యాల సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సైలు ఉదయ్ కుమార్, రవీందర్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మల్యాలలో నిద్రపోతున్న నిఘా నేత్రాలు

మల్యాల, ప్రభాతవార్త:



మండల కేంద్రం, మేజర్ గ్రామపంచాయతీ అయిన మల్యాల లో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు దొంగల బారి నుండి రక్షి ంచుకునేందుకు రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నిద్రపోతున్నాయి, దొంగతనాల నివారణ, అపరిచిత వ్యక్తుల కదలికలపై , పలు సంఘటన ల సమాచారాన్ని సిసి కెమెరాల ద్వారా తెలుసుకునేందుకు వీలుగా గ్రామస్తులు వ్యాపార సంస్థలు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి మేరకు అప్పటి సర్పంచ్ ప్రత్యేక దూర దృష్టితో గ్రామాన్ని రక్షించేందుకు పలువురు విరాళాల సేకరణతో గ్రామంలో సుమారు 32 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు, ఆయా కెమెరాలను గ్రామపంచాయతీ కార్యాలయం కు అనుసంధానం చేసి ఎప్పటికప్పుడు వీక్షించేందుకు వీలుగా ఏర్పాట్లు కూడా చేశారు, ఇప్పటివరకు బాగానే ఉన్నా, ఇటీవల గ్రామంలో సిసి కెమెరాలు పనిచేయడం మానేశాయి, కోతులు లైన్లను తెంపివేయడం ఒక కారణం కాగా, ఇందుకు తోడు వాటి మరమ్మత్తు పట్టించుకోకపోవడంతో కెమెరాలు పనిచేయడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు, ముందే పలుచోట్ల దొంగతనాలు జరుగుతుండడంతో , ఒకవైపు పోలీసులు కూడా దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఇంట వ్యాపార సంస్థలు ,సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, సూచనలు చేస్తున్నారు,వారం క్రితం మల్యాల లోని తూర్పు వాడలో రాత్రి సమయంలో దొంగలు ఇండ్లలో గోడలు దూకి దొంగతనానికి యత్నించగా, స్థానిక యువకులు వారిని గమనించగా అక్కడినుండి దొంగలు పారిపోయినట్లు స్థానికులు తెలిపారు, దీంతో పరిసర ప్రాంత ప్రజలు బిక్కుబిక్కుమని రాత్రిపూట దొంగల భయంతో జీవిస్తున్నారు,అంతేకాకుండా పలుమార్లు దొంగలు ఇండ్లలో పగలు పరిశీలిస్తూ రాత్రిపూట దొంగతనం చేయడానికి ప్లాన్ వేస్తున్నారని ఇటువంటి సమయంలో సిసి కెమెరాలు లేకపోవడం వల్ల ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు, గ్రామంలో ప్రధాన రోడ్లతోపాటు ముఖ్య కూడల్ల వద్ద రూ,లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు వాటి లైన్లను మరమ్మతు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు

# ఏ ప్రభుత్వం చేయనటువంటి అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది

**-పెద్దాపూర్ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి**

**-పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు**

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామం నుండి కుర్మాపల్లి వరకు సీసీ రోడ్డు నూతన సీసీ రోడ్డు నిర్మాణం కోసం 1 కోటి రూపాయల నిధులతో ప్రభుత్వ అధికారులు,స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేయనటువంటి అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వం అభివృద్ధి కొరకు అహర్నిశలు కష్టపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మనం వెన్నంటుండి రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేసుకునే విధంగా ఉండాలన్నారు.నా వంతు పెద్దాపూర్ గ్రామానికి



కృషి చేస్తానని అన్నారు.రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకొని గ్రామ అభివృద్ధి చేయించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఎస్సి,డిఈ, ఏఈ, ఎంపీడీవో పద్మజ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ తక్కల పల్లి గ్రామంలో శుక్రవారం రోజున జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 12 లక్షల 60 వేలతో , గుల్లపేట లో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 22 లక్షల 20 వేలతో సీసీ రోడ్లు డ్రైనేజీ పనులకు భూమి పూజ చేసి,అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల తక్కల పల్లి రోడ్డు లో అతిపెద్ద సమస్య అయినా అనంతారం బ్రిడ్జి నిర్మాణం విషయంలో నిధుల మంజూరుకు కృషి చేస్తానని, ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వ ఎంపీ దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో నూతన రేషన్ కార్డులు మంజూరు, మహిళలకు ఉచిత బస్సు, సన్న బియ్యం, ఫ్రీ కరెంట్,రైతు భరోసా,రైతు రుణ మాఫీ,ఇందిరా మహిళా శక్తి పథకం ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు తక్కల పల్లి నూతన బస్టాప్ నిర్మాణం విషయం తన దృష్టికి వచ్చింది అని సమస్య పరిష్కారానికి చొరవ చూపుతానని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కి మౌలిక సదుపాయాలు కల్పన కోసం అనునిత్యం కృషి చేస్తుంది అని విమర్శలు చేసే వారికి అభివృద్ధి పనులతో సమాధానం చెబుతానన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వరంధన్,మాజీ జడ్పీటీసీ ఎల్లారెడ్డి, పాక్స్ ఛైర్మన్ సందీప్ రావు,నాయకులు బాల ముకుందం నక్కల రవీందర్ రెడ్డి గడ్డం నారాయణ రెడ్డి ఎంపీ ఓ రవి బాబు ఏ ఈ రాజమల్లయ్య పొలేస్తేశ్వర స్వామి ఆలయ మాజీ ఛైర్మెన్ కొండల్‌రావు,దమ్మ సురేందర్ రెడ్డి దమ్మ రాజీ రెడ్డి జక్కుల తిరుపతి గంగారెడ్డిజైపాల్ రెడ్డి లచ్చన్న నరేష్ నారాయణ కృష్ణ ములసపు మహేష్ అంజన్న సురేష్ మల్లయ్య పరశురామ్ గౌడ్ మహేష్ రాజయ్య మొగిలిమండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**వార్తకు స్పందన**

# దవాఖాన సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ

**-9నుండి 4వరకు విధుల్లో లేకపోతే చర్యలు తప్పవు**

చిగురుమామిడి, ప్రభాత వార్త:

"సర్కార్ దవాఖానలో నిరక్ష్యంl తాండవిస్తుంది " అను శీర్షికన ప్రభాత వార్త దిన పత్రికలో శుక్రవారం రోజున వచ్చిన కథనానికి స్పందించిన కరీంనగర్ జిల్లా డిప్యూటీ డీ ఎం హెచ్ ఓ డాక్టర్ : బి రాజగోపాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం రోజున సందర్శించారు. హాస్పిటల్ లో వసతులు, సౌకర్యాలు పరిశీలించారు. సమయ పాలన పాటించని ఉద్యోగుల మీద చర్యలు తీసుకోవటం జరుగుతుందని, ప్రతి ఉద్యోగి పని దినాల్లో ఉదయం 9నుండి సాయంత్రం 4 గంటల వరకు విధుల్లో ఉండాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన ఏ ఉద్యోగి అయినా శాఖా పర చర్యలకు బాద్యులు అవుతారన్నారు. వైద్య శాఖలో కచ్చితంగా సమయ పాలన పాటించాల్సిందేనని, అత్యవసర సేవల్ని అందించే ఏకైక విభాగం వైద్య శాఖే నని అన్నారు. హాస్పిటల్ లో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. గురువారం రోజున సమయ పాలన పాటించని మెడికల్ ఆఫీసర్, సూపర్ వైజర్, ఫార్మాసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, హెల్త్ అసిస్టెంట్, ఇతర సిబ్బంది ని మందలించారు. ఇలా మరొకసారి రిపీట్ అయితే చర్యలు తప్పవని హెచ్చరించారు.



# 'కబ్జా' భూమి ఎవరిది..?

**- రెవెన్యూ,అటవీశాఖల భూమి కాదట**

**- ఆ భూమి ఎక్కడి నుంచి వచ్చింది**

**- విలువైనా భూమి ఆక్రమణకు గురైనా పట్టించుకోరా**

**- కలెక్టర్ చొరవ తీసుకోని ఆక్రమణ భూమిని విడిపించాలి**

**-స్థానికుల వేడుకోలు**

కోనరావుపేట రూరల్,ప్రభాతవార్త:



గుంట భూమి ఆక్రమణకు గురైతేనే హడావిడి చేసే అధికారులు లక్షల విలువ చేసే భూమి అక్రమణకు గురైనా మీనామేషాలు లెక్కిస్తున్నారు. ఎకరాల భూమిని అక్రమార్కులు అక్రమించుకోని ఏకంగా కంచె వేసి మరి చదును చేస్తున్న అధికారులు మాత్రం ఆటు వైపు కన్నెత్తి చూడడం లేదు. కబ్జాకు గురైనా భూమి తమ పరిధిలోనికి రాదని,లేకుంటే చర్యలు తీసుకుంటామని రెవెన్యూ,అటవీశాఖ అధికారులు చెప్పడం విడ్డూరంగా మారింది.మల్కపేట ప్రాజెక్ట్ పూర్తి కావడం, దానికి కింద ఉన్న ప్రభుత్వ భూములపై అక్రమార్కుల కన్ను పడింది. గతంలో ప్రభుత్వం దళితులకు మూడెకరాల భూమిని పంపిణీ చేసే సమయంలో సరిపడ భూమి లేదని, ప్రైవేట్ వ్యక్తుల వద్ద కొనుగోలు చేసి అర్హులైనా దళితులకు పంపిణీ చేసింది. అధికారుల తప్పుడు నివేధికతో అప్పటి ప్రభుత్వాన్ని మోసం చేశారు. ప్రస్తుతం అక్కడ ప్రభుత్వ భూమి ఉన్నప్పటికి, ప్రస్తుతం అక్రమార్కులకు వరంగా మారింది. కోనరావుపేట మండలం ధర్మారం గ్రామ శివారులోని పోతిరెడ్డిపల్లి వెళ్లె ప్రధాన రహదారి పక్కన గల ప్రభుత్వ భూమిని దాదాపు 30 ఎకరాల భూమిని కొందరు అక్రమార్కులు అక్రమించుకున్నారు.అయితే ఆ భూమికి ఫారెస్ట్,రెవెన్యూశాఖలకు చెందిన భూమి కాదని, దానికి ఎలాంటి సర్వే నెంబర్ లేదని అధికారులు చెప్పడం వింతగా అనిపిస్తుంది. అయితే ఆ భూమి ఈ రెండు శాఖలకు చెందినది కాకపోతే, ఆ భూమి ఎక్కడి నుంచి వచ్చిందనీ స్థానికులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. అక్రమణకు గురై భూమిని కబ్జాదారుల కొరల్లో విడిపించేందుకు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా కబ్జాకు గురైనా సర్వే చేయించి, ఏ శాఖకు చెందినదో గుర్తించి,అక్రమార్కుల పై చర్యలు కలెక్టర్ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# 26న జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అనేక స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాలను,పోటీలు నిర్వహించడం జరుగుతుందని కరీంనగర్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్ అల్ఫోర్స్ డాక్టర్ వి,నరేందర్ రెడ్డి అన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు కెప్టెన్ డాక్టర్ బి.మధుసూదన్ రెడ్డి, కార్యదర్శి సురభి వేణుగోపాల్, ప్రతినిధులు ఇ.రమేష్,జగదీశ్వర చారి లతో కలిసి,శుక్రవారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్నహాక సమావేశానికి హాజరై ఆయన మాట్లాడారు. సైక్లింగ్ చేయడం వలన ఎన్నో లాభాలు చేకూరుతాయని ప్రధానంగా ఆరోగ్యంగా ఉండగలుగుతారని తెలిపారు. కార్యకలాపాలను చాలా హుషారుగా నిర్వర్తించవచ్చని చెప్పారు. సైక్లింగ్ ప్రాముఖ్యత దృష్టిలో పెట్టుకొని జిల్లా అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర సైకిల్ అసోసియేషన్ వారి మార్గదర్శకములో ఇప్పటివరకు వివిధ రకాల పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈనెల 26వ తేదీన ఉదయం 6:30 గంటలకు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శాతవాహన యూనివర్సిటీలో అండర్14, అండర్17, అండర్19, అండర్ 21, 21 సంవత్సరాలు పైబడిన బాలబాలికలకు పోటీలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.ఈ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వారిని నవంబర్ 1, 2 తేదీలలో యాదాద్రి భువనగిరి లోని హామిటాస్ పాఠశాలలో రంగారెడ్డి సైకిలింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహింపబడే అంతర్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని వారు తెలిపారు. పోటీలలో పాల్గొనేవారు సైకిల్ తో పాటు వయస్సు ధ్రువీకరణ పత్రాన్ని తీసుకొని రావాలని చెప్పారు.



## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

లక్ష్మీ ్మపూర్ గ్రామంలో మార్క్ఫె పేడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి మార్క్ఫె పేడ్ డిఎం హబీబ్ కు శుక్రవారం లేక రాశారుఆ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూజగిత్యాల మండలం రూరల్ లక్ష్మీ ్మపూర్ గ్రామ రైతు పరస్పర సహాయక సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులు పండించిన పంటలను కనీస మద్దతు ధరకు విక్రయించుకునేలా తోటి రైతులను ప్రోత్స హించ ́టంతోపాటు రైతులు సంఘటితంగా ఏర్పడి పంటల సాగు చేపడుతూ, దళారులను నిర్మూలించేలా రైతులు పండించిన పంటలను నేరుగా వినియోగదారుల వద్దకు తీసుకెళ్లి విక్రయిస్తూ,ఇటు రైతులు, అటు వినియోగదారులకు మేలు జరిగేలా కార్యక్రమాలు చేపడుతూ రాష్ట్రస్థాయిలో ఆదర్శంగా నిలుస్తోందని వరికి ప్రత్యామ్నయంగా మొక్కజొన్న సాగు చేస్తూ, కోతులు, పక్షుల నుండి పంటను రక్షి ంచుకునేందుకు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు.

## గోవిజ్ఞాన రాష్ట్రస్థాయి పరీక్షలకు న్యూ ఏస్ హై స్కూల్ విద్యార్థుల ఎంపిక

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**వైష్ణవ ఠాకూర్ ఫౌండేషన్ గోసేవ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి గోవిజ్ఞాన పరీక్షల ఫస్ట్ లెవల్, సెకండ్ లెవల్ పరీక్షలు విజయవంతంగా పూర్తయ్యాయి ఈ పరీక్షల ద్వారా జగిత్యాల జిల్లా నుండి మొత్తం 94 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పరీక్షకు అర్హత సాధించారు రాష్ట్రస్థాయి గోవిజ్ఞాన పరీక్ష ఈ నెల 26 న హైదరాబాదులోని నారాయణగూడ కేశవ మెమోరియల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో జరగనున్నాయి జగిత్యాల కేంద్రంలోని న్యూ ఏస్ హై స్కూల్, ఆర్.ఎన్.టి. నగర్ నుండి 23 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పరీక్షకు ఎంపిక కావడం గర్వకారణం. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వెల్మ రఘుపతి రెడ్డి, డైరెక్టర్లు పన్నాల రాజరెడ్డి, గడ్డం రామకృష్ణారెడ్డి ప్రధానోపాధ్యాయులు భూషణ్ చౌరస్య విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు, కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థిని శ్రీ వర్షిత మృతి పై న్యాయ విచారణ జరిపించాలి

**-- జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

భీమదేవరపల్లి మండలం వంగర గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న శ్రీ వర్షిత ఆకస్మిక మృతి పట్ల న్యాయ విచారణ జరిపించాలని జనతాదళ్ ( సెక్యులర్ ) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గురుకులాల్లో చదువుకునే విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి పట్ల గురుకులాల కార్యదర్శులు ఆయా జిల్లా కలెక్టర్లు పూర్తిస్థాయిలో పర్యవేక్షణ కలిగి ఉండాలని చనిపోయిన విద్యార్థిని శ్రీ వర్షిత మృతికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రభుత్వం చెల్లించాలని వాసు వడ్లూరి విద్యార్థిని కుటుంబం పక్షాన డిమాండ్ చేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

**ఏన్కూరు,అక్టోబర్ 24, ప్రభాత వార్త :**

మండల కేంద్రమైన ఏనుకూరులోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టర్ కళావతి భాయి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది తీరును..పనితీరును..ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను క్షుణంగా పరిశీలించారు.ప్రతిరోజు వైద్యశాలకు వచ్చు ఓపీలను ఆ మె అడిగి తెలుసుకున్నారు.ల్యాబ్ లో టెస్టులు ఏవిధంగా నిర్వహిస్తున్నారు..డెలివ రీస్ కీ సంబంధించిన అన్ని రికార్డులు..హాస్పిటల్ సిబ్బంది హాజరు రికార్డులను ఆమె పరిశీలించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్యశాల అందించేందుకు రికార్డుల నిర్వహణ విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య సిబ్బందికి ఆమె సూచించారు.ఈ సందర్భంగా కళావతి బాయి పలు అంశాలను సమిక్షిస్తూ సిబ్బం దికి స్పష్టమైన సూచనలు అందించారు.ప్రధానంగా..సాధారణ ప్రసవాలు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలు నిర్వహించేందుకు అవసరమైన స దుపాయాలు సిద్ధం చేసుకోవాలని..రాత్రి వేళలో కూడా సేవలు అందే విధంగా సి బ్బంది విధి నిర్వహణ చేయాలని ఆమె సూచించారు.ఫార్మసీ పరిశీలన: ఔషధ ని ల్వలు సక్రంగా ఉన్నాయా..గడువు ముగిసిన మందులు తొలగించబడ్డాయా..అనే అంశాలను తనిఖీలు చేసి రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు.ల్యాబ్ పరిశీ లన :అవసరమైన పరీక్ష పరికరాలు సరిగా పనిచేస్తున్నాయా..పరీక్ష రికార్డులు సమ యానికి నమోదు చేపడుతున్నాయా అనే విషయాలను ఆ పరిశీలించారు

## వేధింపులకు గురి చేసే ఆకతాయిల భరతం పడతాం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



మహిళలను, విద్యార్థినీలను వేధింపులకు గురి చేసే ఆకతాయిల భరతం పడతామని షీ టీం ఇన్ఛార్జి ఎస్ఐ లావణ్య అన్నారు. పెద్దపల్లి శాంతి నగర్లోని ట్రినిటీ డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు ను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలపై, యాంటీ డ్రగ్స్ అవగాహన కల్పించారు. జన సమీకరణ ప్రాంతాల్లో షీ టీం నిరంతరంగా గస్తీ కాస్తుందని తెలిపారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు, విద్యార్థినీలు భయపడకుండా 6303923700 నెంబర్కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్స్ గురవుతున్నారని, వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్కు డయల్ చేయాలని, సోషల్ మీడియా ప్రభావం వలన జరిగే ఇన్సిడెన్స్ గురించి, తల్లి దండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలిపారు. ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మోనిక, సురేష్, స్నేహలత, ప్రిన్సిపాల్ నీతరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## కులాంతర వివాహం కక్ష...

**-- అల్లుడి హత్య కేసులో అత్తమామలు సహా నలుగురికి జీవిత ఖైదు**

**వీణవంక, ప్రభాత వార్త:**

కక్షతో ఒక వ్యక్తిపై దాడి చేసి హత్య చేసిన కేసులో నలుగురు నిందితులకు కరీంనగర్ నాలుగవ అదనపు సెషన్స్ జడ్జి జే. కవిత శుక్రవారం జీవిత ఖైదు విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రధాన నిందితుడితో పాటు మరో ముగ్గురికి జీవిత ఖైదుతో పాటు ఒక్కొక్కరికి రూ. వెయ్యి చొప్పున జరిమానా కూడా విధించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ జూలూరి శ్రీరాములు కథనం ప్రకారం.... వీణవంక మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ఆవునూరి శ్రీనివాస్, అదే గ్రామానికి చెందిన గౌతమి ఇరువురు ప్రేమించుకుని 2016లో కులాంతర వివాహం చేసుకున్నారు. ఈ వివాహం కారణంగా గౌతమి తల్లిదండ్రులు, సోదరులు శ్రీనివాస్ పై కక్ష పెంచుకున్నారు. 2017లోనే శ్రీనివాస్ పై దాడి చేయగా అప్పుడు ఒక కేసు నమోదైంది. శ్రీనివాస్, గౌతమి దంపతులకు ఇద్దరు సంతానం. అయితే కొంత కాలంగా శ్రీనివాస్ మద్యం అలవాటుకు బానిసై భార్యను వేధించేవాడు. 2019 జూన్ 23వ తేది రాత్రి 9 గంటల సమయంలో శ్రీనివాస్ మద్యం సేవించి తన మోటార్ వాహనం పై ఇంటికి వస్తుండగా, గౌతమి తల్లిదండ్రుల ఇంటి వద్ద ఆగి, ఫోన్లో భార్యతో మాట్లాడుతూ వారి తల్లిదండ్రులను దూషించాడు. ఇది గమనించిన గౌతమి సోదరులు మండల సంపత్, దేవేందర్, తల్లి మండల లక్ష్మి అక్కడకు వచ్చి శ్రీనివాస్పై దాడి చేసి కొట్టారు. ఆ తరువాత గౌతమి తండ్రి మండల ఓదెలు బండ రాయితో శ్రీనివాస్ పై బలంగా కొట్టగా అతడికి తీవ్ర గాయాలయ్యాయి. దాడి జరుగుతున్న విషయం ఫోన్ సంభాషణ ద్వారా తెలుసుకున్న గౌతమి వెంటనే ఘటనా స్థలానికి చేరుకోగా, శ్రీనివాస్ రక్తపు మడుగులో స్పృహ కోల్పోయి పడి ఉన్నాడు. వెంటనే అతడిని జమ్మికుంట ఆసుపత్రికి, ఆపై మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్కు తరలించారు. చికిత్స పొందుతూ 2019 జూన్ 25న శ్రీనివాస్ (31) మరణించాడు. సంఘటన పై వీణవంక ఎస్ఐ కృష్ణారెడ్డి కేసు నమోదు చేయగా, దర్యాప్తు తదుపరి జమ్మికుంట సిఐ లు ముత్తి లింగయ్య, ఆ తర్వాత రాములు కోర్టులో చార్జి షీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ జూలూరి శ్రీరాములు వాదనలు వినిపించారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి జే. కవిత, నిందితులైన మండల ఓదెలు (48), మండల సంపత్ (28), మండల దేవేందర్ (25), మండల లక్ష్మి (45) లకు జీవిత ఖైదు శిక్షతో పాటు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

## స్థానికత ఆధారంగా అందరికీ సర్దుబాటు చేయాలి

**కామేపల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త:**

స్థానికత ఆధారంగా అందరికీ సర్దుబాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సం క్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర వ్యవ స్థాపక అధ్యక్షులు హరిసింగ్ రాథోడ్ కోరారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 317 ప్రభావముతో స్థానికత ను కోల్పోయిన ఉద్యోగులకు సాధ్యమైనం తవరకు స్థానిక జిల్లాకు కేటాయించడం కొరకు జీవో.నెంబర్ 90.ప్రకారం షరతుల తో కూడిన బదిలీలు,డిప్యూటేషన్లుచే యుటకు ప్రభుత్వం నిర్ణయించిందనిఅన్నారు.

## కార్తీకమాసంలో అమ్మవారి దర్శనం ఎంతో ప్రాశస్థం

**లలితమాత ఆలయ ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

కార్తీకమాసం చాలా విశిష్టమైనదని , ఈ మాసంలో అమ్మవారు, శివుడిని దర్శనం చేసుకుంటే మంచి జరుగుతుందని 108 శ్రీచక్ర సహిత శ్రీ లలితమాత ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప అన్నారు. లలితామాత ఆలయం,శ్రీ సూర్య ధన్వంతరి ఆలయాల్లో శుక్రవారం సుహాసినీలు ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు. జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి ్మ సేవా సమితి అధ్వర్యంలో శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకొని, మాతలు అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం గావించారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు.జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయంలో ఫౌండరి ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప ఆధ్వర్యంలో మహిళలు లలితా సహస్రణామ పారాయణం చేసి, శ్రీ చక్రాలకు కుంకుమ పూజలు చేయగా చెల్లం స్వరూప మరకత శ్రీ చక్రానికి భక్తి శ్రద్ధాలతో కుంకుమ పూజ చేశారు. ఈ కార్యక్రమములో పొలాస ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, మహేందర్, సత్తయ్య, డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, గంగాధర్,ఉటూరి కళ్యాణి, హరిత, ఉటూరి అర్చన,వోడ్నాల లత, శ్వేత, భీమేశ్వరి, యశోద, గంగమ్మ, గంగమ్మ, అర్చకులు శ్రీహరి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వశక్తి మహిళలకు భాగస్వామ్యం

**అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ**

**గోదావరిఖని, ప్రభాత వార్త:**అమృత్ మిత్ర ఇన్షియేటివ్ లో భాగంగా నీటి సరఫరా నిర్వహణ, నాణ్యత పరీక్ష, లీకేజీల మరమ్మత్తు తదితర పనుల్లో స్వశక్తి మహిలకు భాగస్వామ్యం కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మెప్మా సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకం అమృత్ 2. వీ కింద రామగుండం నగర పాలక సంస్థ కు ప్రత్యేకంగా మంజూరైన రూ 65.00 లక్షలతో ఏడు ప్యాకేజీలతో వివిధ పనులు స్వశక్తి మహిళా సభ్యులతోనే చేపట్టి వారికి జీవనోపాది కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ పనులను చేయడానికి ఆశక్తి , అర్హతలు ఉన్న స్వశక్తి మహిళలను గుర్తించాలని మెప్మా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. సాంకేతిక నైపుణ్యం అవసరం ఉన్న పనులు చేపట్టడానికి వీలుగా నేషనల్ అకాడమీ కన్స్ట్రక్షన్ సెంటర్ , స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ సహకారంతో శిక్షణ కూడా ఇప్పించడం జరుగుతుందని అన్నారు. అలాగే ఇంకుడు గుంతలు నిర్మించడానికి ఇంటింటా నిర్వహిస్తున్న సర్వే లో వార్డు అధికారులు , వార్డు అసిస్టెంట్ లతో పాటు ఆర్ పిలు కూడా పాల్గొనాలని అన్నారు . నవంబర్ 1, 2021 తర్వాత నల్లా కనెక్షన్ పొందిన వారి కనెక్షన్ ఫోటోలు , డాక్యుమెంట్లు అమృతమ్ యాప్ లో అప్ లోడ్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ మారుతీ ప్రసాద్ , ఎస్ ఇ గురువీర , ఇ ఇ . పి వి రామన్ , సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు , మెప్మా టి ఎం సి మోనిక , సి ఓ లు పాల్గొన్నారు.

## కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

కార్మిక వర్గానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఐఎఫ్టియు జిల్లా కమిటీ సమావేశం గోదావరిఖని ఐఎఫ్టియు కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఈ.నరేష్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు విభాగాల్లో ప్రధానంగా సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్సిఎల్, బసంత నగర్, గ్రామపంచాయతీ, మున్సిపల్, ప్రభుత్వ హాస్పిటల్ ఇతర ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులతోపాటు స్కీమ్ వర్కర్స్ అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక వర్గానికి అనేక హామీలను ఇచ్చారని అన్నారు. ప్రధానంగా కార్మిక వర్గ సంక్షేమం, దాని అభివృద్ధికి కృషి చేస్తానని, పని గంటల పరిరక్షణ, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సింగరేణి తో సహ వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న మూడు లక్షల మంది కాంట్రాక్టు కార్మికులు, రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో పనిచేస్తున్న లక్ష 50వేల మంది కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడులను ఆధారం చేసుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులపై పని భారం మోపడానికి 8 గంటల పని దినాన్ని 10 గంటలకు మార్చడానికి ప్రయత్నం చేస్తుందన్నారు.ఈ సమావేశంలో నాయకులు టి.శ్రీనివాస్, ఐ.కృష్ణ, బి.అశోక్, చిలుక శంకర్, బి.బుచ్చమ్మ, ఐ.రాజేశం, జి.మల్లేశం, ఎడ్ల రవి కుమార్, ఎస్.ప్రసాద్, బండ పద్మ తదితరులున్నారు.